FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :112 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ శుక్రవారం- 12 -డిసెంబర్ - 2025

## హైదరాబాద్‌లో రూ. 300 కోట్లతో భారీ టన్నెల్ అక్వేరియం



- కొత్వాల్‌గూడలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రాజెక్టు
- దేశంలోనే అతిపెద్ద పబ్లిక్ అక్వేరియంగా గుర్తింపు
- వచ్చే ఏడాది నాటికి సందర్శకులకు అందుబాటులోకి
- 300 రకాల జీవులతో పాటు అండర్ వాటర్ రెస్టారెంట్ ఏర్పాటు

## నా సవాల్‌ను అమిత్ షా స్వీకరించలేదు- ఆయన అప్పుడు ఒత్తిడిలో ఉన్నారు'

- అమిత్ షాపై విమర్శలు గుప్పించిన రాహుల్
- సవాల్‌ను హోం మంత్రి స్వీకరించలేదని ఎద్దేవా



ఢిల్లి : ఓటు చోరీ అంశంపై ఇచ్చిన మూడు ప్రెస్ కాన్ఫరెన్స్?లపై పార్లమెంట్?లో చర్చించాలని అమిత్ షాకు తాను నేరుగా సవాల్ విసిరానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. అయినా అమిత్ షా నుంచి దానిపై ఎటువంటి సమాధానం రాలేదన్నారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా అమిత్ షా ఒత్తిడిలో ఉన్నట్లు కనిపించారని విమర్శించారు. "నిన్న అమిత్ షా చాలా ఆందోళనగా ఉన్నారు. ఆయన తప్పుడు భాష ఉపయోగించారు. ఆయన చేతులు వణికాయి. అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు.

## ఏపీకి ఎక్కువగా పెట్టుబడులు
## చంద్రబాబు పరిపాలనపై మంచి ఫీడ్ బ్యాక్

- ఏపీ, తెలంగాణ బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ అల్పాహార విందు
- సీఎం చంద్రబాబుతో పూర్తి సమన్వయంతో వెళ్తున్నామని వెల్లడి



అమరావతి : ఏపీలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం మంచి పరిణామమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై కూడా మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని చెప్పారు. గురువారం దిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాల బీజేపీ ఎంపీలకు ప్రధాని అల్పాహార విందు ఇచ్చారు. 15 మంది ఎంపీలతో సుమారు అరగంటపాటు మాట్లాడారు. పెట్టుబడులు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్తున్నాయని, ఇది చాలా మంచి అభివృద్ధి అని మోదీ కితాబిచ్చారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, ఆ పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలకు బీజేపీ కూడా దీటుగా కౌంటర్ ఇవ్వాలని మోదీ దిశానిర్దేశం చేశారు. ఈ అల్పాహార విందులో ఎంపీ పురందేశ్వరి, సీఎం. రమేష్, భూపతిరాజు శ్రీనివాస వర్మ

## 80ఏళ్ల ఏజ్‌లో లక్ష్మి అదుర్స్ అథ్లెట్ క్వీన్‌కు పతాకాలే పతకాలు



- కాలికి గాయమైనా ఆసియా క్రీడల్లో విజయం!
- విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంచాలనే ఉద్దేశ్యంతో మహిళ
- భర్తతో కలిసి కూడా పతకాలు సాధించిన లక్ష్మి

## మెస్సీ ఫుట్ బాల్ మ్యాచ్‌కు రాహుల్, ప్రియాంక గాంధీని ఆహ్వానించా

## హైదరాబాద్‌లో మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

- కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించిన సీఎం
- రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదన్న రేవంత్ రెడ్డి
- లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్? గాంధీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న రేవంత్ రెడ్డి, చిత్రంలో ప్రియాంక గాంధీ



హైదరాబాద్ : హైదరాబాద్?లో జరగబోయే మెస్సీ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో పలు విషయాలపై మాట్లాడారు.

## ప్రతి ఆరోపణకు డాక్యుమెంట్లతో సమాధానం ఇస్తా



- ఎమ్మెల్యే కృష్ణారావు విమర్శలపై కవిత ఘాటు స్పందన
- వ్యక్తిగత విమర్శలు ఆయన ఫ్రస్ట్రేషన్‌కు నిదర్శనమని వ్యాఖ్య
- కృష్ణారావు అవినీతిని బయటపెడతానని హెచ్చరిక

## తిరుమలకు ఔటర్ రింగ్‌రోడ్డు - సర్వే ప్రారంభించిన తుడా



ఓఆర్ఆర్ ప్రతిపాదనలు
తెరపైకి తెచ్చిన తుడా
కొత్త మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణానికి సర్వే

అమరావతి : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి దేశం నలుమూలల నుంచి భారీగా భక్తులు తరలి వస్తుంటారు. ఈ సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. తిరుమల క్షేత్రానికి నిత్యం 70 వేల నుంచి లక్ష మందికి పైగా భక్తులు వస్తుంటారు. మిగతా..2లో

## ఆ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ గడువు పొడిగించిన ఎన్నికల సంఘం



తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్,
ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో గడువు పొడిగింపు
అండమాన్ నికోబర్ కేంద్రపాలిత
ప్రాంతంలోనూ పొడిగింపు
గడువు పొడిగించాలని
కోరిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం

ఢిల్లి : కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) గురువారం ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఓటర్ల జాబితా ప్రత్యేక మిగతా..2లో

## ఆయన 'భారతరత్న'కు నిజంగా అర్హుడు



- తమిళ కవి సుబ్రహ్మణ్య భారతికి భారతరత్న ఇవ్వాలని కోరిన పవన్ కళ్యాణ్
- భారతి జయంతి సందర్భంగా సోషల్ మీడియా వేదికగా నివాళి
- ఆయన జీవితం నుంచి మూడు ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానన్న పవన్

అమరావతి : ప్రముఖ తమిళ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు సుబ్రహ్మణ్య భారతికి భారతరత్న పురస్కారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

## అమరావతిలో కీలక కార్యాలయాలు
## 44 అంశాలకు మంత్రివర్గం ఆమోదం

- దాదాపు 44 అజెండా అంశాలతో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి అంగీకారం



అమరావతి : సీఎం చంద్రబాబు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. అజెండా అంశాలు ఎక్కువగా ఉన్నందున ఉదయం కొంచెం ముందుగానే సమావేశం ప్రారంభమయ్యింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు 9,500 కోట్ల రూపాయలతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, 2 గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి అంగీకారం లభించింది. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధించే ఇంటర్‌చేంజ్, వంతెనలు, అండర్‌పాస్‌ల పనులకు రూ.532 కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. ఎల్1 బిడ్ ఆమోదానికి సీఆర్‌డీఏ కమిషన్‌కు ప్రతిపాదనకు ఆమోదం లభించింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.

## డ్రోన్ల తయారీ రంగంలో సహకరించండి

- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌ని కోరిన మంత్రి లోకేశ్
- అమెరికాలో అడోబ్, ఇంటెల్,ఎన్‌విడియా, జూమ్ సంస్థల ప్రతినిధులతోనూ భేటీలు
- 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్' ద్వారా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపిన సుందర్ పిచాయ్



ఢిల్లి : అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచ టెక్ దిగ్గజ సంస్థలు గూగుల్, ఇంటెల్, అడోబ్, ఎన్‌విడియా, జూమ్ సంస్థల ప్రతినిధులతో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రం సాంకేతికంగా అభివృద్ధి చెందుతోందని, సెమీకండక్టర్ల తయారీ, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీ యూనిట్ల ఏర్పాటుకు ఎకోసిస్టమ్ గురించి వారికి వివరించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న డ్రోన్ సిటీ ప్రాజెక్టులో డ్రోన్ అసెంబ్లింగ్, టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని గూగుల్ సంస్థకు మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. ఈ మేరకు ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్‌తో సమావేశం అయ్యారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గూగుల్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలీ ఈ భేటీలో పాల్గొన్నారు. విశాఖలో ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్టు పనులు

మొదటి పేజీ తరువాయి

## అమరావతిలో కీలక కార్యాలయాలు

## - 44 అంశాలకు మంత్రివర్గం ఆమోదం

ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై క్యాబినేట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26 సంస్థల ఏర్పాటుకు సంబంధించి రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56 వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుంది. ఈ-3 రోడ్ విస్తరణ ఎల్1 బిడ్‌కు ఏడీసీఎల్‌కు అధికారం ఇచ్చేందుకు ఆమోదం తెలిపంది. స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు: గిరిజన సంక్షేమ శాఖలో 417 భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతిపై మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 227 తెలుగు పండిట్స్, 91 హింది పండిట్స్, పీఈటీస్‌గా 99 మంది మొత్తం 417 మంది గిరిజన శాఖలో స్కూల్ అసిస్టెంట్స్?గా పదోన్నతులు లభించాయి. ఈ మేర కీలక నిర్ణయం తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రేపల్లెలో గ్రామీణ రహదారులు నిర్మాణానికి చొరవ చూపినందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్?కు ఫ్లవర్ బొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏపీకి ఎక్కువగా పెట్టుబడులు

## - చంద్రబాబు పరిపాలనపై మంచి ఫీడ్ బ్యాక్

పాల్గొన్నారు. తెలంగాణ ఎంపీలపై ఆగ్రహం: తెలంగాణలో బీజేపీ ప్రతిపక్ష పాత్ర కూడా పోషించడం లేదని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచి టీమ్‌ని పెట్టుకుని సమర్థంగా ఎదుర్కోవడానికి సమస్య ఏంటని, రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరగడానికి మంచి అవకాశం ఉన్నా దాన్ని ఉపయోగించుకోవడంలో విఫలమవుతున్నారని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ పరిణామాలపై తెలుగు ఎంపీలు యాక్టివ్‌గా ఉండాలని, పలు రాష్ట్రాల్లో పర్యటించి ఆయా అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని మోదీ సూచించారు. ఆ ఫలాలను నేడు చూస్తున్నాం: దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ చేసిన సంస్కరణలు, అభివృద్ధి ఫలాలను నేడు చూస్తున్నామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చెప్పారు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ శతజయంతి వేడుకలను మంత్రి సత్య కుమార్ యాదవ్, పీవీఎన్ మాధవ్?లు ప్రారంభించారు. అటల్ నుంచి మోదీ వరకు అభివృద్ధిపై నేటి తరానికి తెలియజెప్పేందుకు ధర్మవరం నుంచి అమరావతి వరకు బస్సు యాత్ర ప్రారంభించారు. రాష్ట్రంలో అభివృద్ధిని అప్పటి ప్రధాని వాజ్‌పేయీ ప్రారంభించారని ఇంకా రహదారులు మొదలు అనేక సంస్కరణలు వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడే జరిగాయని మంత్రి సత్య కుమార్ చెప్పారు. సమర్థవంతమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నాయకుడిగా దేశాన్ని అన్ని విధాలా శక్తివంతం చేసిన గొప్ప వ్యక్తి అటల్ బిహారీ వాజ్‌పేయీ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తెలిపారు.

## ఆ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ గడువు

## పొడిగించిన ఎన్నికల సంఘం

సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గడువును వారం రోజుల పాటు పొడిగించింది. ఈ పొడిగింపు తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్, అండమాన్ అండ్ నికోబార్ దీవులకు వర్తిస్తుంది. సవరించిన షెడ్యూల్ ప్రకారం తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలలో ఎస్ఐఆర్ గడువు డిసెంబర్ 14 (ఆదివారం)తో ముగియాల్సి ఉండగా, దీనిని డిసెంబర్ 19 (శుక్రవారం) వరకు పొడిగించారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ అండ్ నికోబర్‌లలో డిసెంబర్ 18 నుంచి డిసెంబర్ 23 వరకు, ఉత్తర ప్రదేశ్‌లో డిసెంబర్ 26 నుంచి డిసెంబర్ 31 వరకు గడువును పొడిగించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వ్యవస్థీకృత పద్ధతిలో పూర్తి చేయడానికి, కచ్చితమైన, నవీకరించబడిన ఓటర్ల జాబితాను నిర్ధారించడానికి మరో రెండు వారాల సమయం ఇవ్వాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా వెల్లడించారు. మరణించిన, బదిలీ చేయబడిన, గైర్హాజరైన ఓటర్లకు సంబంధించిన వివరాలను ధృవీకరించడానికి వీలుగా గడువును పొడిగించినట్లు ఆయన తెలిపారు.

## ఆయన 'భారతరత్న'కు నిజంగా అర్హుడు

గురువారం సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో ఓ పోస్ట్ పెట్టారు. సుబ్రహ్మణ్య భారతి భారతరత్నకు అన్ని విధాలా అర్హుడని పవన్ పేర్కొన్నారు. చెన్నైలో పెరిగిన తాను, సుబ్రహ్మణ్య భారతి జీవితం నుంచి మూడు ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. "1) మాతృభూమి పట్ల నిర్భయమైన నిబద్ధత, 2) మాతృభాషపై ప్రేమ, 3) బహుభాషా నైపుణ్యాలు, ఇతర భాషల పట్ల గౌరవం.. ఈ మూడు విషయాలు ఆయన నుంచి నేర్చుకోవాలి. ఆయన నిజంగా భారతరత్నకు అర్హుడు" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మరోవైపు, హరీశ్ శంకర్ డైరెక్షన్ లో పవన్ కల్యాణ్ నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం నుంచి 'దేఖ్లేంగే సాలా' అనే ఫస్ట్ సింగిల్‌కు సంబంధించిన ప్రోమో ఇప్పటికే అంచనాలను పెంచేసింది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ పాటను విశాల్ దద్లానీ ఆలపించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించగా, దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. పూర్తి పాటను డిసెంబర్ 13న విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగా రాజకీయాలతో బిజీగా ఉన్నప్పటికీ, పవన్ కల్యాణ్ ఈ సినిమా షూటింగ్ కోసం సమయం కేటాయించడం పట్ల గతంలో చిత్రబృందం ప్రశంసలు కురిపించింది.

## మెస్సీ ఫుట్ బాల్ మ్యాచ్‌కు

## రాహుల్, ప్రియాంక గాంధీని ఆహ్వానించా

ఈ నెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ దిగ్గజ క్రీడాకారుడు లియోనల్? మెస్సీ హైదరాబాద్‌కు వస్తున్నారని, ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. నన్ను కూడా అతిథిగానే పిలిచారు : తనను కూడా ఒక అతిథిగా మెస్సీ ఫుట్?బాల్? మ్యాచ్?కు పిలిచారని రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ ఫుట్?బాల్? మ్యాచ్?కు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. ప్రపంచంలోనే ప్రముఖ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్?కు వస్తున్నందున ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. దిల్లీలో కలిసిన పలువురు నాయకులను ఈ కార్యక్రమానికి రావాలని పిలిచినట్లు చెప్పారు. ఏఐసీసీ అగ్రనేతలను సీఎం రేవంత్ రెడ్డి కలిసిన సందర్భంలో ఈనెల 8, 9వ తేదీల్లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ద్వారా వచ్చిన పెట్టుబడులు గురించి చర్చించినట్లు సమాచారం. ఇవే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సరళి, అనుసరిస్తున్న ప్రణాళికల గురించి మాట్లాడినట్లు సమాచారం. ఇంటర్నేషనల్? స్టార్లు రాబోతున్నారు : ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, సీఎం రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై చర్యలు చేపట్టారు. మెస్సీ టూర్ వివరాలు : ఈనెల 13వ తేదీ శనివారం రోజున సాయంత్రం 4 గంటలకు లియోనల్? మెస్సీ శంషాబాద్ ఎయిర్?పోర్ట్?కు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మ్యాచ్‌కు హాజరవుతారు.

## హైదరాబాద్‌లో రూ. 300 కోట్లతో భారీ టన్నెల్ అక్వేరియం

హైదరాబాద్: హైదరాబాద్ నగరానికి మరో భారీ ప్రాజెక్టు రాబోతోంది. నగర శివారులోని కొత్వాల్‌గూడలో రూ. 300 కోట్ల వ్యయంతో ప్రపంచస్థాయి టన్నెల్ అక్వేరియం నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు, పూర్తయితే దేశంలోనే అతిపెద్ద పబ్లిక్ అక్వేరియంగా నిలవనుంది. మల్టీవర్స్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్, పొలిన్ అక్వేరియమ్స్, కాడోల్ గ్రూప్ కన్సార్టియం కలిసి ఈ అక్వేరియంను నిర్మించనున్నాయి. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమి, ఇతర అనుమతులను తెలంగాణ ప్రభుత్వం సమకూర్చనుంది. టెక్నికల్ భాగస్వామిగా పొలిన్ అక్వేరియమ్స్ వ్యవహరించనుండగా, మల్టీవర్స్ హోటల్స్, కాడోల్ గ్రూప్ సంస్థలు ఆతిథ్య, మౌలిక వసతుల విభాగాలను పర్యవేక్షించనున్నాయి. సుమారు 1,75,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో హైదరాబాద్ సంప్రదాయం ఉట్టిపడేలా దీనిని నిర్మించనున్నట్టు పొలిన్ అక్వేరియమ్స్ తెలిపింది. ఇందులో 100 మీటర్ల పొడవైన టన్నెల్‌తో పాటు 30 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంతో ట్యాంకులు ఉంటాయి. ఒకేసారి 3 వేల మంది సందర్శించేలా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ అక్వేరియంలో 300 జాతులకు చెందిన సుమారు 10 వేల జలచరాలను ప్రదర్శనకు ఉంచుతారు. దీంతో పాటు అండర్ వాటర్ రెస్టారెంట్ వంటి ప్రత్యేక ఆకర్షణలు కూడా ఏర్పాటు చేయనున్నారు. వచ్చే ఏడాది నాటికి ఈ టన్నెల్ అక్వేరియం ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

## ప్రతి ఆరోపణకు డాక్యుమెంట్లతో సమాధానం ఇస్తా

హైదరాబాద్ : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనపై చేసిన విమర్శలకు త్వరలోనే ఆధారాలతో సమాధానమిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, ఆయన చేసిన ప్రతి ఆరోపణకు డాక్యుమెంట్లతో సమాధానం ఇస్తానని ఆమె ప్రకటించారు. కృష్ణారావు తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ తనలోని ఫ్రస్టేషన్‌ను బయటపెట్టుకున్నారని ఆమె వ్యాఖ్యానించారు. 'జాగృతి జనం బాట'లో భాగంగా నిన్న కంటోన్మెంట్ నియోజకవర్గంలో పర్యటించిన కవిత ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తాను కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలనే ప్రస్తావించానని, దానికి కృష్ణారావు వ్యక్తిగత విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ఆయన అవినీతి పనులను త్వరలోనే బయటపెడతానని హెచ్చరించారు. ఆయన మాటలకు తానేమీ బాధపడటం లేదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం యూసుఫ్‌గూడలోనూ పర్యటించిన కవిత, "కృష్ణారావు మానసిక ఒత్తిడిలో ఉన్నారు. ఆడాల్సిన టెస్టులు ఇంకా ఉన్నాయి" అని వ్యాఖ్యానించారు.

# తిరుమలకు ఔటర్ రింగ్‌రోడ్డు - సర్వే ప్రారంభించిన తుడా

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం తిరుమలను ప్రపంచంలోనే అత్యుత్తమ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతోంది. సీఎం చంద్రబాబు ఆవిష్కరించిన విజన్? 2047కు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు ప్రతిపాదనలు రూపొందిస్తోంది. తాజాగా తిరుపతికి ఔటర్? రింగ్ రోడ్డు ఏర్పాటు ప్రతిపాదనలు రూపొందిస్తోంది. దీంతో నగరంలో ట్రాఫిక్ కష్టాలు గట్టెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ట్రాఫిక్? సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఇప్పటికే అవసరమైన చోట్ల రింగ్?రోడ్డుకు ఏర్పాటుకు ప్రణాళికలు రూపకల్పన చేస్తోంది. ఈ మేరకు అధికారులు సైతం నివేదికలు సిద్ధం చేస్తున్నారు. తాజాగా తిరుపతి నగరంలోనూ ఓఆర్?ఆర్? నిర్మించేందుకు ముందడుగు వేస్తోంది. తిరుమల-తిరుపతిలో ట్రాఫిక్ రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. భక్తులుకు ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ సమస్యలు అన్నింటికి చెక్? పెట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తిరుపతికి ఓఆర్?ఆర్? ఏర్పాటుకు తుడా ఆధ్వర్యంలో సర్వే ప్రారంభించారు. ప్రతిపాదనలు తెరపైకి తెచ్చిన తుడా: తాజాగా



ఆధ్యాత్మిక నగరం తిరుపతి భవిష్యత్తు అవసరాలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఆధ్వర్యంలో ఔటర్‌రింగ్ రోడ్డు ప్రతిపాదనలు తెరపైకి తెచ్చింది. తుడా ఛైర్మన్ సి. దివాకర్‌రెడ్డి అధికారులతో కలిసి రింగ్ రోడ్డు రూపకల్పనకు బుధవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఆ మండలాలను కలుపుతూ: తిరుపతి ఔటర్? రింగ్ రోడ్డు తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, రామచంద్రాపురం, రేణిగుంట, వడమాలపేట మండలాలను కలుపుతూ నిర్మాణం చేయనున్నారు. కొత్త మాస్టర్? ప్లాన్? రోడ్డు పేరుతో (ఔటర్ రింగ్ రోడ్డు) నిర్మాణానికి సర్వే ప్రారంభించారు. గతంలో సీఎం చంద్రబాబు వైకుంఠమాల పేరుతో చేపట్టదలచిన ఓఆర్?ఆర్? ప్రతిపాదనలకు తిరిగి కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ భూములు ఎక్కువగా వినియోగిస్తూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడంపై తుడా అధికారులు దృష్టి సారించారు. 90 కి.మీ. పరిధిలో: ఈ రింగ్? రోడ్డు నిర్మాణం పూర్తి అయితే గనక తిరుమలకు వచ్చే వాహనాలు నేరుగా ఔటర్ రింగ్? రోడ్డు ద్వారా బయటకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఇది అందుబాటులోకి వస్తే నగరంలో ట్రాఫిక్? రద్దీ గణనీయంగా తగ్గుతుంది. మొత్తం 90 కిలోమీటర్ల పరిధిలో ఓఆర్?ఆర్? రూపొందించనున్నారు. వడమాలపేట సమీపం నుంచి అప్పలాయగుంట, అనుప్పల్లి, రామచంద్రాపురం, పనపాకం, ఐతేపల్లి, నారావారిపల్లి, కల్యాణి డ్యామ్, జూపార్క్, అలిపిరి, కరకంబాడి రోడ్డు మీదుగా మల్లవరం, పాదిరేడు తదితర ప్రాంతాలు మీదుగా ఓఆర్?ఆర్? రానుంది. దీనికి సంబంధించి పూర్తిస్థాయి వివరణ రావాల్సి ఉంది.

# నా సవాల్‌ను అమిత్ షా స్వీకరించలేదు- ఆయన అప్పుడు ఒత్తిడిలో ఉన్నారు'

మొదటి పేజీ తరువాయి

ఇది నిన్న అందరూ చూశారు. నేను ఆయన్ని అడిగిన ప్రశ్నలకు నేరుగా సమాధానం ఇవ్వలేదు. ఎలాంటి రుజువు ఇవ్వలేదు. పార్లమెంట్?లో నా ప్రెస్ కాన్ఫరెన్స్?లన్నింటీ గురించి చర్చించడానికి నేరుగా క్షేత్రస్థాయికి రావాలని నేను అమిత్ షాకు సవాలు విసిరాను. నాకు ఎలాంటి సమాధానం రాలేదు. అందరికీ వాస్తవమేంటో తెలుసు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

'అమిత్ షా స్పీచ్?లో పారదర్శకత లేదు'

మరో కాంగ్రెస్ ఎంపీ తనుజ్ పునియా సైతం రాహుల్ తరహాలోనే వ్యాఖ్యానించారు. అమిత్ షా స్పీచ్ లో పారదర్శకత కనిపించలేదన్నారు. హరియాణాలో ఏం జరిగిందనే అసలు ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, వాటికి బదులుగా కాంగ్రెస్ పై అమిత్ షా ఆరోపణలు చేశారని మండిపడ్డారు.

'షా ప్రసంగంతో డైలమాలో నెహ్రూ ఫ్యామిలీ'

అలాగే అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర మంత్రి, బీజేపీ అగ్రనేత గిరిరాజ్ సింగ్ తిప్పికొట్టారు. రాహుల్ గాంధీ కొట్టి పారిపోయే సూత్రాన్ని అవలంబిస్తారని మండిపడ్డారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా మాట్లాడినప్పుడు రాహుల్ సభ నుంచి బయటకు వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. ఇదేనా రాహుల్ ప్రజాస్వామ్యమని ఆరోపించారు. "సత్యాన్ని వినే ధైర్యం ఆయనకు లేదు. నిన్న అమిత్ షా చెప్పిన సత్యాలు రాహుల్ ను నొప్పించాయి. రాహుల్ గాంధీ ఈ అలవాటును వదులుకోవాలి. షా ప్రసంగం ద్వారా నెహ్రూ కుటుంబం మొత్తం గందరగోళంలో పడింది" అని గిరిరాజ్ సింగ్ విమర్శించారు.

### మోదీపై కాంగ్రెస్ ఫైర్

మరోవైపు, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంట్?లో చర్చ నిర్వహించిన తర్వాత ప్రధాని మోదీ, ఆయన బృందం చెప్పిన అబద్ధాలు పూర్తిగా బహిర్గతమయ్యాయని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. లోక్ సభ, రాజ్యసభలో మూడు రోజుల పాటు వందేమాతరంపై చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని ఇద్దరు అత్యుత్తమ చరిత్రకారులు రాసిన జాతీయ గీతం, గేయంపై రెండు కచ్చితమైన, అధికారిక పుస్తకాలను ప్రధాని మోదీ, ఆయన సహచరులు చదవలేదని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ క్రమంలో రుద్రంగ్షు ముఖర్జీ రాసిన సాంగ్ ఆఫ్ ఇండియా: ఎ స్టడీ ఆఫ్ ది నేషనల్ యాంథమ్, సవ్యసాచి భట్టాచార్య రాసిన వందేమాతరం కవర్ పేజీల స్క్రీన్ షాట్ ను ఈ మేరకు జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. వందేమాతరంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీపై లోక్ సభలో మండిపడ్డారు. సామాజిక సామరస్యత పేరుతో వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ పార్టీ ముక్కచెక్కలు చేసిందని మండిపడ్డారు. వందేమాతరం గేయం ముస్లింలకు ఆగ్రహం కలిగిస్తుందనే వాదనతో ఆనాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఏకీభవించారని, ముస్లిం లీగ్ నేత మహమ్మద్ అలీ జిన్నాకు వంతపాడి ద్రోహం చేశారని ఆరోపించారు. అయితే ఆ ఆరోపణలను కాంగ్రెస్ బుధవారం ఖండించింది. వందేమాతరంపై చర్చ లక్ష్యం జవహర్ లాల్ నెహ్రూ,



రవీంద్రనాథ్ ఠాగూర్ తో సహా స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడమేనని హస్తం పార్టీ ఆరోపించింది. ఈ క్రమంలో ఇదే అంశంపై జైరాం రమేశ్ బీజేపీ, నరేంద్ర మోదీపై ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

రాజ్?నాథ్ ను కలిసిన జైరాం రమేశ్- ఎందుకంటే?

పార్లమెంట్ ఆవరణలో గురువారం ఆసక్తికర పరిణామం జరిగింది. కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ గురువారం రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్?కు వల్లభాయ్ పటేల్ కుమార్తె డైరీ ఎంట్రీల కాపీని అందించారు. జవహర్ లాల్ నెహ్రూ ప్రజల నిధులను ఉపయోగించి బాబ్రీ మసీదును నిర్మించాలనుకుంటున్నారని రాజ్?నాథ్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో రమేశ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వెలుపల కారు దిగిన వెంటనే రాజ్?నాథ్?ను జైరాం రమేశ్ కలిసి మణిబెన్ పటేల్ డైరీ ఎంట్రీలను అందించారు.

# డ్రోన్ల తయారీ రంగంలో సహకరించండి

మొదటి పేజీ తరువాయి



ప్రారంభించడం పై వారితో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పొరేషన్ ద్వారా డేటా సెంటర్ సర్వర్ తయారీ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించాలని కోరారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు గూగుల్ సంస్థ అంగీకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లో క్లౌడ్ రీజియన్‌ల విస్తరణతో పాటు 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్' ద్వారా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నట్లు సుందర్ పిచాయ్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ఇంటెల్ ఏటీఎంపీ యూనిట్ ఏర్పాటు: రాష్ట్రంలో ఉత్పత్తుల అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఇంటెల్‌ను మంత్రి లోకేశ్ కోరారు. ఇంటెల్-అమరావతి ఏఐ రీసెర్చ్ సెంటర్‌ను శ్రీసిటీ ట్రిపుల్‌ఐటీ లేదా ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ప్రతిపాదించారు. ఆ సంస్థ ఐటీ విభాగం సీటీవో శేష కృష్ణపురతో సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాన్ని అమలు చేయాలని కోరారు. ఇంటెల్ ఆధారిత హెచ్‌పీసీ క్లస్టర్లు ఏర్పాటు చేసి విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, ప్రభుత్వం చేపట్టే ఆరోగ్య, వ్యవసాయ, వాతావరణ నమూనా పరిశోధనలకు సహకరించాలి అన్నారు. భవిష్యత్తు నైపుణ్య వర్క్‌ఫోర్స్ తయారు చేసేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ పాఠ్య ప్రణాళికల్లో ఇంటెల్ ట్రైనింగ్ కార్యక్రమాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. ఏపీలోని యూనివర్సిటీల్లో ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్‌లను ఏర్పాటు చేయాలిని లోకేశ్ సూచించారు. వీఎల్ఎస్ఐ డిజైన్, సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ మూలాలు, ఏఐ, రోబోటిక్స్‌లో ప్రత్యేక శిక్షణ అందించాలి అని లోకేశ్ ప్రతిపాదించారు.

### గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌కు

### కానుక అందజేస్తున్న మంత్రి లోకేశ్

అడోబ్ జీసీసీ ఏర్పాటు: విశాఖలో అడోబ్ గ్లోబల్ కేపబులిటి సెంటర్ లేదా డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను పరిశీలించాలని అడోబ్ సంస్థను మంత్రి లోకేశ్ కోరారు. ఆ సంస్థ సీఈవో శంతను నారాయణ్‌తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'అమెరికా టెక్ సంస్థలు ఇంటెల్, ఏఎండీ, అప్లైడ్ మెటీరియల్స్ వంటి సంస్థలను అనుసంధానించి ఫ్యాబ్‌లెస్ డిజైన్, పరిశోధన, తయారీ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలిని కోరారు. మీరు డైరెక్టర్‌గా ఉన్న ఫైజర్ సంస్థ ద్వారా టీకాలు, చిన్న మాలిక్యూల్స్, బయోలాజిక్స్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించమన్నారు. మీరు డైరెక్టర్‌గా ఉన్న మరో సంస్థ కేకేఆర్ ద్వారా ఏపీలో పెట్టుబడులు పెట్టేలా సహకరించండి" అని వారికి విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనల పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని నారాయణ్ పేర్కొన్నారు.

### అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో చర్చలు

వర్చువల్ తరగతుల నిర్వహణలో సహకరించాలి: అమరావతి లేదా విశాఖలో పరిశోధన, అభివృద్ధి లేదా ఇంజినీరింగ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని జూమ్ సంస్థ ప్రతినిధులను లోకేశ్ కోరారు. ఆ సంస్థ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణతో లోకేశ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ ప్రాంతంలో ఉన్న నిపుణుల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు వర్చువల్ తరగతుల నిర్వహణలో సహకరించాలని లేకేశ్ కోరారు. రాష్ట్రంలో జూమ్ వేదిక ద్వారా టెలిమెడిసిన్, ప్రజారోగ్యాన్ని బలోపేతం చేసేందుకు సాంకేతిక సహకారాన్ని అందించాలి అని లోకేశ్ కోరారు. వాటిని పరిశీలిస్తామని శంకరలింగం చెప్పారు. జూమ్ సంస్థ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్, ఇంజినీరింగ్ విభాగ ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బృందంతో మంత్రి లోకేశ్ బృందం ఏఐ నైపుణ్యాభివృద్ధిలో సహకరించండి: ఏపీలో ఏఐ నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, భవిష్యత్ సాంకేతికతల బలోపేతానికి సహకరించాలని గేమింగ్, చిప్ డిజైనింగ్, జీపీయూ తయారీలో అగ్రగామి సంస్థ ఎన్‌విడియాను మంత్రి లోకేశ్? కోరారు. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్, ఎంటర్‌ప్రైజ్ అండ్ క్లౌడ్ సేల్స్ రాజ్ మిర్‌పురితో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పౌర సేవల్లో ఏఐ వినియోగానికి శిక్షణ, ఏఐ పాఠ్యాంశాల రూపకల్పనలో సూచనలు అందించండి. విద్యార్థులు, పరిశోధకులకు క్వాంటమ్ సిమ్యులేటర్లు అందించేందుకు ఏపీలోని విశ్వవిద్యాలయాలు లేదా పరిశోధన సంస్థలతో పైలట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయండి. డిజిటల్ ట్విన్, ఏఐ ఆధారిత పరిశ్రమల ఆప్టిమైజేషన్ కోసం ఎన్‌విడియా ఓమ్నివర్స్, ఐజాక్ సిమ్ వినియోగించేలా స్మార్ట్ ఫ్యాక్టరీ పైలట్ ప్రాజెక్టు ప్రారంభించండి. భారత్‌లో డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం ఎన్‌విడియా కేటాయించిన 850 మిలియన్ డాలర్లను ఏపీలోని డీప్‌టెక్ స్టార్టప్‌లు, మెంటారింగ్ కోసం కేటాయించండి" అని ఆయన ప్రతిపాదించారు. వాటి పై సంస్థ ఉన్నత స్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజ్ మిర్‌పురి తెలిపారు.

# 80ఏళ్ల ఏజ్‌లో లక్ష్మి అదుర్స్- అథ్లెట్ క్వీన్‌కు పతాకాలే పతకాలు

ఢిల్లీ : ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించొచ్చని మరోసారి నిరూపించారు తమిళనాడుకు చెందిన లక్ష్మి. 80 సంవత్సరాల వయసులో కూడా ప్రతిభకు ఏదీ అడ్డంకి కాదని చాటారు. ఒకానొక సమయంలో కాలికి గాయమైనా, పట్టుదలను వదలకుండా, భర్తతోపాటు కుటుంబ సభ్యుల సపోర్ట్?తో ముందుకు సాగి ఆసియా క్రీడల్లో పతకాలు సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. అసలు ఆమె ఎవరు?

### 90 ఏళ్ల వయసులో కూడా!

లోగనాథన్, లక్ష్మి కోయంబత్తూర్? ప్రాంతానికి చెందిన దంపతులు. లోగనాథన్ ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎడ్యుకేషన్? డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందారు. లక్ష్మి ప్రభుత్వ బాలికల ఉన్నత మాధ్యమిక పాఠశాలలో ఫిజికల్? ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందారు. లోగనాథన్ 9వ తరగతి చదువుతున్నప్పుడు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని రజత ట్రోఫీని గెలుచుకున్నారు. అప్పుడు ఆయనలో కలిగిన స్ఫూర్తి 90 ఏళ్ల వయసులో కూడా కొనసాగుతోంది. పదవీ విరమణ తర్వాత ఆయన జిల్లా, రాష్ట్ర, జాతీయ, ఆసియా సీనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని వందలాది పతకాలు, అనేక ట్రోఫీలను గెలుచుకున్నారు. అలాగే ఆయన భార్య లక్ష్మి కూడా పదవీ విరమణ చేసినప్పుడు, సీనియర్ క్రీడా పోటీల్లో పాల్గొనమని ఆమెకు సలహా ఇచ్చి శిక్షణ ఇచ్చారు. క్రీడలపై ఆసక్తి ఉన్న లక్ష్మి, భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని వివిధ దేశాలలో జరిగే అంతర్జాతీయ సీనియర్ క్రీడా పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నారు. క్రీడలపై ఆసక్తితో క్రీడలపై ఆసక్తితో పదవీ విరమణ వరకూ ఫిజికల్? ఎడ్యుకేషన్? టీచర్?గానే చేశానని లక్ష్మి తెలిపారు. "నాకు పెళ్లయి మొదటి బిడ్డ పుట్టినప్పుడు, నా భర్త నన్ను ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎంతగానో ప్రోత్సహించారు. ఆ తర్వాత, నేను నా డిగ్రీతో పాటు పరిశోధన అధ్యయనాలతో సహా వివిధ కళాశాలల్లో 8 డిగ్రీలు పూర్తి చేశాను. నా చదువు పూర్తి చేసిన తర్వాత,



క్రీడలపై ఆసక్తితో నేను ఒక ప్రభుత్వ పాఠశాలలో చేరి పదవీ విరమణ వరకు శారీరక విద్యా ఉపాధ్యాయురాలిగా పనిచేశాను. అప్పటి నుంచి ఇంట్లో ఊరికే కూర్చోకుండా ఏదైనా సాధించాలనే తాపత్రయం, నా భర్త ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయి సీనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు గెలుచుకున్నాను. ఫిన్లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ క్రీడా పోటీలో పాల్గొని మూడో స్థానంలో నిలవడం ఒక మరచిపోలేని అనుభవం. 2011లో ఝార?ండ్‌లో జరిగిన ఒక క్రీడా పోటీలో నా కాలికి గాయమైంది. ఆ సమయంలో నేను నడవలేకపోయాను. వైద్యులు ఇకపై క్రీడా పోటీలలో పాల్గొనవద్దని చెప్పారు. అప్పటికి కూడా నేను నిరాశ చెందలేదు. మరుసటి ఏడాదే ఆసియా క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించాను" అని లక్ష్మి తెలిపారు.

### భర్త, కుటుంబ సభ్యుల మద్ధతుతో

"రోజూ యోగా, వ్యాయామాలు చేయడం వల్ల ఇప్పటి వరకూ పోటీల్లో పాల్గొని పతకాలు గెలుచుకుంటున్నాను. మమ్మల్ని చూసి ప్రస్తుత విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో మేము ఇలా చేస్తున్నాము. నా భర్త, కుటుంబ సభ్యులు అందించిన సపోర్ట్? వల్లే నేను దీనిని సాధించగలిగాను. మేము పాల్గొనే అంతర్జాతీయ పోటీలను చూడటానికి మా పిల్లలే కాకుండా మా మనవలు కూడా వస్తుంటారు. మా భర్త పాల్గొన్న క్రీడా పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. ఇప్పుడు ఆ పతకాలను బంగారు గాజులుగా మార్చి నా చేతికి ధరిస్తున్నాను" అని లక్ష్మి తెలిపారు.

### పతకాలతో లోగనాథన్, లక్ష్మి

వయస్సు సహకరించకపోవడంతో క్రీడల్లో పాల్గొనడం మానేశానని లక్ష్మి భర్త లోగనాథన్ చెప్పారు. "పదవీ విరమణ చేసిన తర్వాత నేను అనేక పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాను. అదేవిధంగా, నేను రెండుసార్లు ఆసియా క్రీడల్లో పాల్గొని పతకాలు గెలుచుకున్నాను. ఇప్పుడు నాకు 90 ఏళ్లు కావడంతో, గత కొన్ని నెలలుగా క్రీడా పోటీల్లో పాల్గొనడం మానేశాను. అయితే, నా భార్య 80 ఏళ్ల వయసులో కూడా వివిధ దేశాలకు ప్రయాణిస్తూ క్రీడా పోటీల్లో పతకాలు సాధిస్తోంది. ఆమె పాల్గొన్న అన్ని పోటీల్లో ఆమె గెలుపుని చూడటం చాలా ఆనందంగా ఉంది. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఒకేసారి ఇద్దరం బంగారు,వెండి పతకాలు గెలిచాం. అది ఒక మరచిపోలేని అనుభవం" అని లోగనాథన్ అన్నారు.

తొలి ఆకాంక్ష TGTEL/25/A1964 తెలుగు సంచలన దిన పత్రిక


# సంపాదకీయం

## తిరోగమిస్తున్న భారత ప్రజాస్వామ్యం

నీవు 'దేశ్, కాల్, పత్ర' గురించి మాట్లాడుతున్నావు కదూ అని నా మిత్రుడు, భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ విజయ్ మహాజన్ వ్యాఖ్యానించారు. అవును, దేశ్ (నియోజకవర్గ సరిహద్దులు), కాల్ (ఎన్నికల సమయం), పత్ర (ఓటర్ల జాబితా) మార్చడం గురించి నేను మథనపడుతున్నాను. మన ఎన్నికల వ్యవస్థలో సంభవించనున్న మూడు పెనుమార్పులను సూచిస్తున్న విషయాలవి. మహాజన్‌తో జరిగిన మాటామంతీతో డీ%-%లిమిటేషన్ (2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన), వన్ నేషన్, వన్ టైమ్ (ఒక దేశం, ఒక ఎన్నిక (పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ), ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్%-% సర్) మధ్య పరస్పర సంబంధమూ, అది జాతీయ అధికార పక్షానికి సమకూర్చే శాశ్వత నిర్మాణాత్మక ప్రయోజనం గురించి నాకు మరింత మెరుగైన అవగాహన ఏర్పడ్డది. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే మంగళవారం లోక్‌సభలో, బుధవారం రాజ్యసభలో 'ఎన్నికల సంస్కరణల'పై చర్చ జరిగింది. ఎన్నికల సంస్కరణ అనేది అందమైన భావన. అది గతించిన ఒక అమాయక కాలాన్ని గుర్తుచేస్తుంది. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికా రాన్ని అప్పగించిన నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లకు నచ్చజెప్పి, వారిని ఒప్పించడం సాధ్యమయ్యే నిష్కపటత్వం ఉన్న రోజులవి. అయితే యమునా నదిలో నాటికీ నేటికీ చాలా మురికినీరు ప్రవహించింది సుమా! ఎన్నికల వ్యవస్థలో ఆవశ్యక మార్పుల విషయమై 'ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్' పద్ధతి (ఓటర్లు ఒకే అభ్యర్థికి ఓటు వేసే బహుళ ఓటింగ్ వ్యవస్థ. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేత అవుతాడు) నుంచి దామాషా ప్రాతినిధ్యానికి మారే విషయమై చర్చించాం. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ తర్జన భర్జనలు పడ్డాం. చివరకు ఇప్పుడు ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత కనీసంగానైనా ఉండేలా తీసుకోవల్సిన జాగ్రత్తలు మొదలైన అంశాల గురించి తర్కిస్తున్నాం. నిజానికి ఎన్నికల 'సంస్కరణల' గురించి కాకుండా ప్రస్తుత పాలకుల విధానాల వల్ల ఎన్నికల వ్యవస్థలో సంభవిస్తోన్న వికృతాలను నిరోధించే విషయమై పార్లమెంటు చర్చించడం యుక్తంగా ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. ఎన్నికలలో అక్రమాలు సంభవించడమనేది భారత్‌కే పరిమితమైన పరిణామం కాదు. ఎన్నికల నిర్వహణా నియమాలను నిరంకుశ పాలకులు తమకు అనుకూలంగా మార్చుకోవడమనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్నది. ఇరవయో శతాబ్ది నియంతలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. అయితే 21వ శతాబ్ది నిరంకుశ పాలకుల పరిస్థితి వేరు. తమకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని చూపాల్సిన అవసరం వీరికి ఉన్నది. కనుకనే ఎన్నికలను పూర్తిగా రద్దు చేయలేకపోతున్నారు. అలా అని ఎన్నికలు నిర్వహించి తమ అధికారానికి ప్రమాదాన్ని కొనితెచ్చుకోలేరు. అందుకే రెండు కుయుక్తులకు పాల్పడుతున్నారు. ఒకటి%-% ఎన్నికలు నిర్వహించే రాజ్యాంగ సంస్థను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారుబీ రెండోది రాజకీయ పోటీని యథాతథంగా ఉంచుతూ ఎన్నికల నియమాలు పూర్తిగా పాలకులకే అన్ని విధాలా అనుకూలంగా ఉండేలా చేస్తున్నారు. సమకాలీన ప్రపంచంలో హంగేరీ, తుర్కియే, వెనిజువెలా, ఈక్వెడార్, బొలీవియా, కెన్యా, థాయిలాండ్, మయన్మార్ మొదలైన దేశాల తులనాత్మక రాజకీయాల పరిశోధకులు నిగ్గుదేల్చిన 'దుర్వినియోగ రాజ్యాంగవాదం' (అబ్యూసివ్ కాన్స్టిట్యూషనలిజమ్ %-% ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు, నిరంకుశ పాలనను నెలకొల్పేందుకు రాజ్యాంగ విధానాలను అనుసరించడం), 'నిరంకుశ చట్టబద్ధత' (ఆటోక్రాటిక్ లీగలిజం%-% అధికారాన్ని ఏకీకృతం చేసేందుకు, ప్రజాస్వామ్య సంప్రదాయాలకు స్వస్తిచెప్పేందుకు చట్టపరమైన పద్ధతులను ఉపయోగించడం), 'ఎలెక్టోరల్ టిల్టింగ్' (ఓటింగ్ చట్టాలను మార్చడం, మీడియా కథనాలను నియంత్రించడం తదితర చర్యల ద్వారా వ్యవస్థలను నిజమైన ప్రజాస్వామ్యం కంటే పోటీ నిరంకుశత్వం వైపు కదిలించడం) మొదలైన అప్రజాస్వామిక పాలనా రీతులకు ఉదాహరణలుగా ఉన్నాయి. గెలవడమే లక్ష్యంగా పెట్టుకున్న పాలకులు, అసమ పోటీ అవకాశాలను కల్పించేందుకు చట్టబద్ధమైన, పాలనా యంత్రాంగాలను ఉపయోగించుకుంటున్నారు. చట్టాలలోను, పాలనా సంస్థలలోను క్రమంగా తీసుకొచ్చిన మార్పులు భారత్‌లో పార్టీ%-% రాజ్య వ్యవస్థ ఏకీ భవనం (పార్టీ%-% స్టేట్ ఫ్యూజన్)ను ఎలా సృష్టించాయో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ న్యాయశాస్త్ర ఆచార్యుడు తరునాభ్ ఖైతాన్ తన పరిశోధనా పత్రం 'కిల్లింగ్ ఎ కాన్స్టిట్యూషన్ విత్ ఎ థౌజండ్ కట్స్'లో చూపారు. ఈ విశ్లేషణను దేశ్, కాల్, పత్రకు పొడిగిద్దాం. బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఉన్నత బాధ్యతల్లో ఉన్న పెద్ద మనిషి ఒకరు 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల ప్రత్యక్ష ప్రసారాలను వీక్షిస్తూ సహజంగానే కలవరపడి ఉంటారు. తమ పార్టీ బలహీనతలు మూడింటిని ఆయన గుర్తించి ఉంటారు. దేశ్%-% తూర్పు తీరస్థ రాష్ట్రాలలో బీజేపీని వ్యతిరేకించిన ప్రాంతాలు ఉన్నాయిబీ కాల్%-% ఎన్నికల సమయాలు ఏటా బీజేపీ ఆధిపత్యానికి పరీక్ష పెడుతున్నాయిబీ పత్ర%-% సమాజంలో దిగువ స్థాయిలో ఉన్న కొన్ని వర్గాలు బీజేపీకి ఓటు వేసినప్పుడు కూడా ఆ పార్టీని విశ్వసించడం లేదు. ఈ బలహీనతలను అధిగమించేందుకు ఆయనకు ఒక ఆలోచన వచ్చి ఉంటుంది. అది%-% నియోజకవర్గాల పునర్విభజన, ఒక దేశం%-%ఒక ఎన్నిక, ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణల కలయిక.

# ముప్పును తప్పించే మదింపు




పర్యావరణం అంటే- నీరు, గాలి, మట్టి, చెట్టు, జంతుజాలం, ఆరోగ్యం, సంస్కృతి, స్థానిక విలువలు వంటి సర్వ అంశాల సమ్మేళనం. ఏదైనా అభివృద్ధి ప్రాజెక్టు కారణంగా పరిసరాలు, ప్రజారోగ్యం, జీవవైవిధ్యం, సమాజంపై పడే ప్రభావాన్ని అంచనా వేయడానికి పర్యావరణ ప్రభావ మదింపు(ఈఐఏ) అనే శాస్త్రీయ ప్రక్రియను చేపడతారు. తద్వారా నష్టప్రభావాన్ని తగ్గించుకునే అవకాశముంటుంది. చెత్త నుంచి విద్యుత్తును తయారుచేసే ప్లాంట్లతో పాటు మున్సిపల్ ఘన వ్యర్థాలను ఈ మదింపు నుంచి మినహాయిస్తూ కేంద్రం ఇటీవల ప్రతిపాదనలు తీసుకురావడంతో 'ఈఐఏ' చర్చనీయాంశంగా మారింది. సుస్థిరాభివృద్ధి మౌలిక లక్ష్యం- ఆర్థిక వృద్ధి, సామాజిక సమానత్వం, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను కొనసాగించడమే. ఏదైనా కార్యక్రమం లేదా ప్రాజెక్టు వల్ల పర్యావరణంలో జరిగే మార్పును ప్రభావంగా చెబుతారు. అది సానుకూలమైనదైనా కావచ్చు, ప్రతికూలమైనా కావచ్చు. ఆ ప్రభావాన్ని అంచనా వేసేందుకు ప్రస్తుత పరిస్థితి గురించి పూర్తి అవగాహన అవసరం. ప్రాజెక్టు ప్రారంభానికి ముందుండే పర్యావరణ పరిస్థితిని ప్రాథమిక స్థితి అంటారు. ఇది నీటి నాణ్యత, నేల ఉత్పాదకత, వృక్షజాలం, జంతుజాలం, ప్రజారోగ్యం వంటి అంశాల ద్వారా నిర్ణయమవుతుంది. ఈ సమాచారం ఆధారంగా ప్రాజెక్టు వల్ల కలిగే మార్పులను సమగ్ర రీతిలో విశ్లేషించవచ్చు.

### ఈఐఏతో ప్రయోజనాలెన్నో...

ఈఐఏ అనేది పర్యావరణ సమస్యలను ముందుగానే గుర్తించేందుకు ఉపయోగపడే ఒక ప్రణాళికబద్ధమైన సాధనం. ఇది ప్రాజెక్టు రూపకల్పనలో మార్పులు చేయడానికి, పర్యావరణ, ఆర్థిక నష్టాలను నివారించడానికి, ప్రజల అభ్యంతరాలను ముందుగానే పరిష్కరించడానికి సహాయ పడుతుంది. చట్టపరమైన, విద్యాపరమైన అవగాహన కలిగించే సాధనంగానూ పని చేస్తుంది. వనరుల సమర్థ వినియోగానికి, సామాజిక ప్రయోజనాలు పెంచేందుకు, పర్యవేక్షణ పద్ధతులను మెరుగు పరిచేంద%రి%్నకు తోడ్పడుతుంది. దీని సాయంతో సంబంధిత అధికారులు సరైన సమాచారం ద్వారా అభివృద్ధి నిర్ణయాలు తీసుకోవచ్చు. ఏదైనా అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభించే ముందు ఈఐఏ ప్రక్రియను విభిన్న దశలుగా విభజిస్తారు. స్థలం ఎంపిక, పర్యావరణ స్క్రీనింగ్ తదితర ప్రక్రియలు చేపడతారు. తరవాత వివరణాత్మక మదింపు చేపట్టి ప్రభావాలను తగ్గించే చర్యలను గుర్తించి అమలు చేస్తారు. చివరిగా తీసుకున్న చర్యల ప్రభావాన్ని విశ్లేషించి భవిష్యత్ ప్రాజెక్టులకు పాఠాలుగా ఉపయోగిస్తారు. ప్రాజెక్టు ప్రతిపాదకులు, మదింపు నిపుణులు, నిర్ణయాధికారులు, ప్రజలు ఈఐఏ ప్రక్రియలోని ప్రధాన వర్గాలు. ప్రతి వర్గం తమ పాత్రను సక్రమంగా నిర్వహిస్తే, పర్యావరణ పరిరక్షణలో సమగ్ర ఫలితాలు అందుతాయి. ప్రజాభిప్రాయం, ప్రజా విచారణలు ఇందులో కీలకం. ప్రాజెక్టు ప్రతిపాదకులు మొత్తం ఈఐఏ ప్రక్రియను నిర్వహిస్తారు. మదింపు నిపుణులు పర్యావరణ అధ్యయనం చేపట్టి నివేదికను సిద్ధం చేస్తారు. సంబంధిత అధికారులు ఆ నివేదికల్ని పరిశీలించి, అనుమతులపై నిర్ణయాలు తీసుకుంటారు. చివరగా, ప్రజాభిప్రాయం, ప్రజావిచారణల్లో పాల్గొనడం ద్వారా ప్రజలు భాగస్వాములవుతారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇలాంటి చట్టపరమైన వ్యవస్థకు సంబంధించి స్పష్టమైన, సమగ్ర నిబంధనలు అమలవుతాయి. ప్రజా భాగస్వామ్యం అధికంగా ఉంటుంది. ప్రతి దశలోనూ పర్యవేక్షణ కొనసాగుతుంది. ప్రతిపాదిత ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయాలనూ పరిశీలిస్తారు. నివేదికల నాణ్యతపై నిర్దిష్ట ప్రమాణాలు పాటిస్తారు. అదే, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో చట్టపరంగా అస్పష్టత, నిబంధనల్లో అసమగ్రత పెద్ద సమస్య. ప్రజాభాగస్వామ్య ప్రక్రియ కూడా తక్కువే. ప్రాజెక్టులపై పర్యవేక్షణ, ప్రత్యామ్నాయాల పరిశీలన చాలా అరుదు. ప్రాజెక్టు మొత్తం వ్యయంలో ఈఐఏ ఖర్చు సాధారణంగా 0.01-0.14శాతం మధ్యలో ఉంటుంది. ఇది చాలా తక్కువే. కానీ, పర్యావరణ నష్టాలను నివారించడంలో బాగా ఉపయుక్తం. అందుకని, దీన్ని పెట్టుబడిగా, కొద్దిపాటి ఖర్చుతో పర్యావరణ పరంగా భారీ ప్రయోజనాలను పొందే సాధనంగా భావించాలి. భారతదేశంలో పర్యావరణ ప్రభావ మదింపు ప్రక్రియ పర్యావరణ(సంరక్షణ) చట్టం-1986, ఈఐఏ నోటిఫికేషన్-2006 ఆధారంగా అమలులో ఉంది. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 'ఏ గ్రేడ్ ప్రాజెక్టు'లకు అనుమతులు మంజూరు చేస్తుంది. రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అధికారులు 'బీ గ్రేడ్ ప్రాజెక్టు'లను పరిశీలిస్తారు. ప్రస్తుతం అన్ని అనుమతులు, పర్యవేక్షణ కార్యకలాపాలు 'పరివేష్' అనే డిజిటల్ పోర్టల్ ద్వారా నిర్వహిస్తున్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ద్వారా వివాదాల పరిష్కారం, ఉల్లంఘనలపై చర్యలు సాగుతున్నాయి.

### కొన్ని రాష్ట్రాల్లోనే బాగు

గనులు, విద్యుత్, రహదారులు, స్థిరాస్తి, పరిశ్రమలు ప్రధాన ప్రాజెక్టు రంగాలుగా ఉంటున్నాయి. సగటు అనుమతి సమయం 180-270 రోజులుగా నమోదవుతోంది. అనుమతుల తరవాత 40-45శాతం ప్రాజెక్టులు మాత్రమే క్రమం తప్పకుండా నివేదికలు సమర్పిస్తున్నాయి. ఈఐఏ అమలు ప్రక్రియ ప్రతి రాష్ట్రంలో విభిన్నంగా ఉంటోంది. గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు సమర్థ వ్యవస్థలను కలిగి ఉన్నాయి. ఉత్తర, తూర్పు రాష్ట్రాలు సిబ్బంది కొరత, భౌగోళిక క్లిష్టత వల్ల సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లు గనుల ప్రాజెక్టులకు జిల్లా స్థాయి పర్యావరణ పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేశాయి. సాంకేతిక నైపుణ్యం, బలమైన సంస్థాగత నిర్మాణం కలిగిన రాష్ట్రాలు ఈఐఏలో మెరుగైన నాణ్యతను ప్రదర్శిస్తున్నాయి. ప్రజా భాగస్వామ్యంలో కేరళ, ఒడిశా మంచి పనితీరు చూపుతున్నాయి. నగర ఆధారిత రాష్ట్రాల్లో ప్రజావిచారణల్లో భాగస్వామ్యం తక్కువే. మన దేశంలోని ఈఐఏ వ్యవస్థ ఆర్థికాభివృద్ధి, పర్యావరణ సంరక్షణ మధ్య సమతుల్యత సాధించడానికి శాస్త్రీయ, పారదర్శక విధానంగా అభివృద్ధి చెందింది. కానీ, రాష్ట్రాల మధ్య సంస్థాగత, సాంకేతిక వ్యత్యాసాలు కొనసాగుతున్నాయి. సాంకేతిక సామర్థ్యాన్ని బలోపేతం చేయాల్సి ఉంది. పారదర్శకతను, ప్రజా భాగస్వామ్యాన్ని పెంచాలి. ఈఐఏను స్థిరమైన అభివృద్ధి సాధనకు మూలస్తంభంగా పరిగణించాలి. ఇది పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక వృద్ధి, సామాజిక సమానతల మధ్య సమతుల్యతను సాధిస్తుంది. ప్రాజెక్టులను ప్రభుత్వాలు, పరిశ్రమలు, ప్రజా భాగస్వామ్యంతో అమలు చేస్తేనే పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి సాధ్యమవుతాయి.

# నేలవిడిచి చేసిన అంకెల గారడీ



తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్ తెరవగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన ఫోర్త్ సిటీ ఊహాచిత్రంలో కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న భారీ నెమలి విగ్రహం నా దృష్టిని ఆకర్షించింది. దాంతో పాటే అదే చిత్రంలో అక్కడక్కడా తచ్చాడుతున్న నెమళ్లు. కంచె గచ్చిబౌలీలో 400 ఎకరాల అడవిని చదునుచేసి అమ్ముకోవడానికి రేవంత్‌రెడ్డి సర్కారు ఓ అర్ధరాత్రి పంపిన వందలాది బుల్డోజర్లు వెంటనే నా కండ్ల ముందు మెదిలాయి. ఆ నిశీధి వేళ గూడుచెదిరి కకావికలమై ప్రాణభయంతో నెమళ్లు చేసిన ఆర్తనాదాలు గుర్తొచ్చాయి. ఉన్న నగరంలో అడవిని నరికేసి, నెమళ్లను చంపేసి భూములు అమ్ముకోవాలనుకునే నాయకుడు ఇప్పుడో కొత్త నగరం కట్టి అందులో నెమళ్లకు ప్రాణప్రతిష్ట చేస్తానని నమ్మబలుకుతున్నాడు. ఎంత విరోధాభాస! విజన్ 2047 డాక్యుమెంట్ చదవడం మొదలుపెట్టగానే నాకు మరో సంగతి అర్థమైంది. అదేదో ఇవ్వాళే కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి రాసిన విజన్ డాక్యుమెంట్ లాగా అనిపించింది. కారణం 2014 నుంచి 2023 వరకూ అప్రతిహతంగా కొనసాగిన తెలంగాణ అభివృద్ధి ప్రస్థానం గురించి అందులో అక్షరం ముక్క కూడా లేదు. స్వరాష్ట్రంగా అవతరించాక విద్యుత్, నీటి పారుదల, వ్యవసాయం, సంక్షేమం, పరిశ్రమలు, ఐటీ వంటి రంగాల్లో దేశంలోనే అగ్రశ్రేణి రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది. గతాన్ని మరిచి, వర్తమానాన్ని విస్మరించి చేయబోయిన ఈ విజన్ 2047 విన్యాసం అందుకే పునాది లేని పేకమేడలా బొక్కబోర్లా పడింది. అయినా కండ్ల ముందు కనిపిస్తున్న నిజాన్నే చూడలేక కండ్లు మూసుకునే నాయకులు భవిష్యత్తు పట్ల ప్రకటించే విజన్‌కు అర్థమేముంటుంది? ఏ వేదిక మీదైతే రేవంత్ రెడ్డి ఈ విజన్ డాక్యుమెంట్ విడుదల చేసిండో, అదే వేదిక మీద బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ఇద్దరూ తొలి పదేండ్లలో తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిని వేనోళ్ల కొనియాడటం పోయెటిక్ జస్టిస్ అనిపించింది. ఈ విజన్ డాక్యుమెంట్‌లో ప్రధానంగా కనిపిస్తున్నది తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్లుగా విభజించి (క్యూర్: కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, ప్యూర్: పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రేర్: రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ), ఒక అభివృద్ధి నమూనాను సూచించడం. దీన్నే రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు గత కొన్నిరోజులుగా అన్ని వేదికల మీదా ఏదో కొత్త ఆవిష్కరణ చేసినట్టు ఊదరగొడుతున్నారు. నిజానికి ఇట్లా రీజియన్లుగా విభజించే అభివృద్ధి నమూనా కొత్తదేమీ కాదు. ఇదివరకు సౌతాఫ్రికా, నైజీరియా, బ్రెజిల్ వంటి దేశాల్లో 1990ల్లోనే ప్రయోగం చేసి దారుణంగా విఫలమైన నమూనా ఇది. దీన్ని ఇప్పుడు కొత్తగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌లో పెట్టి, బ్రహ్మాండం బద్దలవుతుంది అన్నట్టుగా ప్రచారం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇందులో కోర్ రీజియన్‌లో సర్వీసెస్ రంగం (ఐటీ, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, హెల్త్ కేర్, హాస్పిటాలిటీ), ప్యూర్ రీజియన్‌లో తయారీ రంగం, రేర్ రీజియన్‌లో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తారట. ఈ మూడు జోన్లు విభజించడానికి ప్రాతిపదిక మరీ విడ్డూరం. ఔటర్ రింగ్ రోడ్డు వరకూ క్యూర్, ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజినల్ రింగ్ రోడ్ వరకూ ప్యూర్, రీజనల్ రింగ్ రోడ్ నుంచి రాష్ట్రం బార్డర్ వరకూ ఉన్నది రేర్ రీజియన్ అట. నిస్సందేహంగా ఈ అవకతవక అలోచన రేవంత్‌రెడ్డి బుర్రలో పుట్టిందే అనిపిస్తున్నది నాకు. రోడ్ల ప్రాతిపదికన ఒక రాష్ట్రాన్ని మూడు రీజియన్లు చేయడం, అలా చేసిన రీజియన్లు ఒక్కో దానిలో ఒక్కో రంగాన్ని ప్రోత్సహిస్తామనడం ఆ భూమ్మీద ఇప్పటివరకూ ఏ నాయకుడూ తలపెట్టని విజన్ కావచ్చు. ఇప్పుడున్న జిల్లాలు, మండలాల వంటి పరిపాలనా విభాగాలతో సంబంధం లేకుండా ఒక రోడ్‌ను సరిహద్దుగా తీసుకొని రీజియన్లు చేస్తే అక్కడ జరిగే పనులు ఎవరి పరిధిలోకి వస్తాయనే మౌలిక ఆలోచన లేకుండా రచించిన ప్రణాళిక ఇది. వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ వంటి ఎన్నో టౌన్లు ఇప్పటికే చాలా పట్టణీకరణ జరిగి పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ఉన్నాయి. ఇప్పుడీ టౌన్లన్నింటినీ రూరల్ తెలంగాణ రీజియన్ కింద జమకట్టి అక్కడ వ్యవసాయం మాత్రమే ప్రోత్సహిస్తామనడం భావ్యమేనా? అసంబద్ధంగా, అశాస్త్రీయంగా తెలంగాణను మూడు రీజియన్లుగా విభజించే అలోచనను తెలంగాణ ప్రజలంతా వ్యతిరేకించాలి. ఈ విజన్ డాక్యుమెంట్‌లో మరో ప్రధానాంశం 2034 నాటికి తెలంగాణ ఆర్థికవ్యవస్థ ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. అంటే రానున్న 22 ఏండ్ల పాటు ఏటా క్రమం తప్పకుండా సుమారు 13 శాతం వృద్ధి రేటును సాధించాలన్న మాట. అది అసంభవం. దేశ చరిత్రలోనే కాదు, ప్రపంచ చరిత్రలోనూ ఏ దేశమూ, ఏ రాష్ట్రమూ అటువంటి అభివృద్ధి రేటును సాధించలేదు. ఇదే డాక్యుమెంట్‌లో వారి మాటల్లోనే తెలంగాణ ఆర్థికరంగం 2047 నాటికి 1.2 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఇంకో చోట రాశారు. కాబట్టి 3 ట్రిలియన్ డాలర్లు అనేది వట్టి ముచ్చట. ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకుంటే తప్పేమిటి అనే ప్రశ్న కొంతమందిలో ఉండొచ్చు. భారీ లక్ష్యాలు పెట్టుకుని దాని దిశగా పనిచేయడం మంచిదే అయినప్పటికీ ఆ లక్ష్యాలు ప్రజలను మభ్యపెట్టేందుకు వల్లె వేసే వాస్తవదూరమైన అంకెలు కారాదు. ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్టు గత రెండేండ్లలో తెలంగాణ ఆర్థికవ్యవస్థను సర్వనాశనం చేసి, ఉన్న ఆదాయాన్ని పోగొడుతున్న పాలకుడు, రికార్డులు బ్రేక్ చేసే అభివృద్ధి రేటును

### సాధిస్తాడంటే నమ్మేవారెవరు?

ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసన్న తంత్రి మీడియాతో మాట్లాడుతూ తాము విజన్ రూపకల్పనలో 1950ల్లో వచ్చిన సోలో-స్వాన్ మోడల్ వాడామని చెప్పారు. అయితే, దేశాల కోసం రూపొందించిన సోలో-స్వాన్ మోడల్‌ను రాష్ట్రాల కోసం వాడటమే పెద్ద తప్పిదం. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వాలకు కరెన్సీ ముద్రణ, ద్రవ్య వినిమయ విధానం, ఎగుమతులు, దిగుమతుల విధానం వంటి ఎన్నిటి మీదనో ఉండే నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండదు కాబట్టి. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌లో తరచూ కనిపించేది మనకు అసలేమాత్రం సారూప్యత లేని విదేశీ అభివృద్ధి నమూనాలను తరచూ ఉదహరించడం. ఫిన్లాండ్ హెల్సింకీ, సింగపూర్, దక్షిణ కొరియాకు చెందిన అనేక ఉదాహరణలు ఈ డాక్యుమెంట్‌లో రచయితలు ఉటంకించారు. మన స్థానిక సమస్యలకు ఈ విదేశీ పరిష్కారాలు పనిచేయవని ఇదివరకు అనేకసార్లు రుజువైంది. రేవంత్ రాజకీయ గురువు చంద్రబాబు కూడా రెండు దశాబ్దాల కిందట ఉమ్మడి ఏపీలో ఇటువంటిదే విజన్ 2020 అనే డాక్యుమెంట్ తెచ్చారు. అందులో కూడా ఇట్లాగే మనకు ఏ మాత్రం ఉపయోగపడని విదేశీ అభివృద్ధి నమూనాలను తెచ్చి రుద్దడానికి ప్రయత్నించారు. మేధావులు, బుద్ధిజీవుల నుంచి విజన్ 2020 డాక్యుమెంట్ పట్ల ఆనాడు తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి తెలంగాణ మీద రుద్దడానికి ప్రయత్నిస్తున్న ఈ కొత్త 2047 విజన్ డాక్యుమెంట్ కూడా సామాన్యుల సమస్యలేమీ తీర్చేది కాదు. పడికట్టు పదాలను వాడి, చాట్ జీపీటీ వంటి కృత్రిమ మేధ టూల్స్ ఉపయోగించి అలవికాని రంగుల కలలు ఆవిష్కరించే ఈ విజన్ డాక్యుమెంట్లు ఆచరణసాధ్యం కావు. ఇవి ప్రజలను కొంతకాలం మత్తులో ముంచి, మభ్యపెట్టే సాధనాలు మాత్రమే. ఆత్మన్యూనతాభావంతో తన ముందున్న పాలకుడి చరిత్రను రూపుమాపడానికి కుటిల ప్రయత్నాలు చేసే అంగుష్టమాత్రుడు దశాబ్దాలకు పనికివచ్చే దార్శనికతను ప్రదర్శిస్తానని ప్రజలను నమ్మించాలనుకోవడం అత్యాశే.

# ఓటర్లు గెలవాలి!

'అవునవును! అయినా ఈ సర్పంచ్ పదవికి ఎందుకన్నా ఇంత పోటీ?' 'అదే మరి అసలు రహస్యం. వేయి మైళ్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే మొదలవుతుంది. రేపు అసెంబ్లీలో 'అధ్యక్షా' అని పిలవాలంటే.. ఈరోజు 'సర్పంచ్' అని పిలిపించుకోవాలి మరి! ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారుగా. అలాగన్నమాట. పంచాయతీలో నెగ్గాలి, పంచాయితీలు తీర్చాలి! గట్టు పంచాయితీ, చెట్టు పంచాయితీ అన్నీ అనుభవమవ్వాలి. రేపు అధిష్ఠానం వరకూ ఏదైనా పంచాయితీ వెళ్తే, అప్పటికప్పుడు అన్నీ నేర్చుకోలేరుగా!'

'అయినా తోడబుట్టినోళ్లు, ఒకే ఇంట్లోవాళ్లే పోటీ పడుతున్నారు. ఇదేం వింత?'

'ఊళ్లో అధికారమైనా ఉండాలి, ఊరంచు పొలమైనా ఉండాలని సామెత. ఈ రోజుల్లో ఆ రెండూ ఉండాలని అనుకునేవాళ్లు ఎక్కువైపోయారు. అందుకే పదవి కోసం ఈ పాకులాట. అయినా బెల్లం చుట్టూ చీమలు.. పదవి చుట్టూ మనుషులు చేరడం సహజం. ఇందులో ఘోరం, నేరం ఏమున్నాయి! పైగా అక్కా చెల్లి, అన్నాతమ్ముడు, అత్తాకోడలు, భార్యాభర్త పోటీ పడుతుంటే.. వాళ్లలోనే ఎవరో ఒకరు గెలిస్తే పదవి ఆ ఇంట్లోనే ఉంటుంది'

'ఎలాగైనా గెలవాలని అంతంత డబ్బు వెదజల్లుతున్నారు కదా! ఒకవేళ ఓడిపోతే?'

'ఓడితే ఏం.. ఓటమేగా గెలుపునకు తొలిమెట్టు! ఏనుగు చచ్చినా, బతికినా వెయ్యే అన్నట్టు, ఎన్నికల్లో ఓటమి కూడా గెలుపులాంటిదే! గెలిచినోడి ముచ్చట చెప్పినప్పుడల్లా.. ఓడినోడిదీ వస్తుంది. బాగా ఖర్చు చేశాడు.. ఓడిపోయాడు అన్న బాధ మనకూ కలుగుతుంది. గెలిస్తే పరపతి.. ఓడిపోతే సానుభూతి.. రెండూ మంచివే. రాజకీయాల్లో సానుభూతికి మించిన పెట్టుబడి ఉంటుందా! కాలం కలిసొస్తే ఆ సానుభూతితో ఏకంగా ఎమ్మెల్యేనో, ఎంపీనో అయిపోవచ్చు!'

'నువ్వు ఏవేవో చెబుతావుగానీ, తీరా గెల్చినోడికి ఏం మిగులుతుంది.. అంత ఖర్చుపెట్టాక?'

'మరీ అంత అమాయకంగా మాట్లాడతావేంటి. గెలిచాక పల్లె



తాళం సర్పంచ్ చేతికేగా పోయేది? స్మార్ట్ విలేజ్ అంటూ ప్రభుత్వం నిధులు అందిస్తే 'స్మార్ట్'గా పనికానిచ్చేసి నాలుగు పైసలు వెనకేసుకోవచ్చు అని కలలుగంటారు కొందరు. జనాలకు ఊళ్లో పక్కాఇల్లు వస్తే, మనకు నగరంలో డూప్లెక్స్ హౌస్ రెడీ అయిపోతుందని లెక్కలేసుకుంటారు ఇంకొందరు. అయినా ఇప్పుడు ప్రతి పల్లే పట్టణమవుతోంది. లేఅవుట్‌లూ ఎక్కువయ్యాయి. పర్మిషన్లూ, గిర్మిషన్లూ లేవనిచెప్పి నాలుగు ప్లాట్లు రాయించుకోవచ్చు. ఇవ్వనంటే 'గెట్ అవుట్' అనేయొచ్చు అని ముందే ప్లాన్లు వేసుకుంటారు మరికొందరు'

'ఇష్టమొచ్చినట్లు ఆడుతుంటే జనం చూస్తూ ఊరుకుంటారా?'

'బోలెడు డబ్బు పోసి పదవి కొనుక్కున్నప్పుడు అంతకంతా రాబట్టుకోవద్దా? పదవి అడ్డంపెట్టుకుని తమ ప్లాట్‌లోకో, పొలంలోకో సిమెంట్ రోడ్లు వేయించుకుని భూమి రేట్లు పెంచుకోవచ్చు. ఊరి దగ్గర్లో ఏదైనా ఫ్యాక్టరీ వచ్చిందంటే ఉద్యోగాల పేరిట కలెక్షన్లూ మొదలుపెట్టేయొచ్చు అని కొంతమంది ఎదురు చూస్తుంటారు'

'మరి అభివృద్ధీ?'

'ఆ మాట దేవుడెరుగు.. అసలు పల్లెనే మింగేయకుండా ఉంటే అదే పదివేలు. అయినా, ఎన్నికలు వస్తున్నాయి, పోతున్నాయి. ఊరు ముఖచిత్రం మారుతోందా? చదువులూ ఉద్యోగాలని పిల్లాజెల్లా నగరాలకు పోతున్నారు. ఊరు వృద్ధాశ్రమమైపోయింది. మంచం మీద ఉన్నోళ్లకు గంజినీళ్లూ కరవే. గంగిగోవులాంటి ఊరు ఒట్టిపోతోంది. పండగలూ, ఎన్నికలు వచ్చినప్పుడే పల్లె కళకళలాడుతోంది. మిగతా రోజుల్లో 'ఆ నలుగుర్నీ' పోగేయడం సాధ్యమయ్యే పనేనా?

'మరి ఊరు మారదా?'

'ముందు మనం మారితే ఊరు మారుతుంది. దావత్‌లు ఇవ్వకపోతే ధరావత్తులూ పోయే పరిస్థితి తెస్తున్నారు కదా? ఈ రోజు లక్షలు ఖర్చుపెడ్తున్నాడంటే రేపు అంతకు పదింతలు వసూలు చేయకుండా ఉంటాడా? ఒక పిల్లవాణ్ని సాకాలంటే ఊరంతా సాయపడాలి. మరి ఊరినే సాకాలంటే ఎంత పెద్ద మనసుండాలి. పెద్దోడు, డబ్బున్నోడు కాదు.. మనలో ఒకడిగా ఉండేవాణ్నే గెలిపించుకోవాలి. కంట్లో నలుసులా కాకుండా, పల్లెను కంటికి రెప్పలా కాపాడేవాడే పదవిలోకి రావాలి. జనంలోంచి వచ్చినోడే అందరి గురించి ఆలోచిస్తాడు! అలా కాకపోతే గెలిచేదీ ఓడేదీ పోటీచేసినోళ్లు కాదు, ఓటర్లు! అంటే నువ్వూ నేనూ! అందుకే నీ ఓటు డబ్బిచ్చే మనిషికా, జనం మనిషికా ఆలోచించుకో!'

## గుంజపడుగు, రచ్చపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డీసీపీ రామ్‌రెడ్డి...






మంథని. **(ఆకాంక్ష) డిసెంబర్ 11 :** పెద్దపల్లి జిల్లాలో నేడు జరుగుతున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్‌తో కలిసి మంథని మండలంలోని గుంజపడుగు, రచ్చపల్లి పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అమలు చేసిన బందోబస్తును, ఏర్పాటు చేసిన మౌలిక వసతులను డీసీపీ స్వయంగా పరిశీలించారు. ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు చేసిన ఏర్పాట్ల గురించి అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది, ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .కేంద్రాల వద్ద ప్రజల రాకపోకలు, భద్రతా చర్యలు, క్యూ లైన్ వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై డీసీపీ క్లాస్ తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ "ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని మోహరించినట్లు, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాలని సందర్శించిన మంచిర్యాల డీసీపీ....



మంచిర్యాల. **(ఆకాంక్ష) డిసెంబర్ 11 :** నేడు మెదటి విడుత పంచాయితీ ఎన్నికలు జరుగుతుండడంతో మంచిర్యాల జోన్ జెండావేంకటాపూర్, తిమ్మాపూర్, బాలరావుపేట,ఎల్లారం,హాజీపూర్ మండలం లో ఏర్పాటు చేసిన పంచాయితీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ సందర్శించి పోలీస్ బందోబస్త్ తో పాటు మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీంచారు. కేంద్రంలో ఎన్నికలు జరుగుతున్న తీరును పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ, కౌంటింగ్ పూర్తయి ఫలితాలు వెల్లడించే వరకు అధికారుల, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చూడాలని అధికారులను ఆదేశించారు.

### మంథని మండలం గుంజపడుగు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన...

### ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడిన రామగుండం పోలీస్ కమిషనర్...




మంథని. **(ఆకాంక్ష) డిసెంబర్ 11 :** గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంథని మండలం గుంజపడుగు ప్రాంతంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ప్రత్యక్షంగా సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ఓటర్ల రాకపోకల పరిస్థితిని సమీక్షిస్తూ కమిషనర్ పోలింగ్ సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఓటు హక్కు వినియోగించు కోవడానికి వచ్చిన వృద్ధురాలితో కమిషనర్ ఆప్యాయంగా మాట్లాడటం అక్కడి ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఆమెకు ఓటర్ గుర్తింపు వివరాలు, ఉన్న వార్డ్ సమాచారం గురించి అడిగి తెలుసుకున్నారు. వృద్ధురాలు ఓటు ఎక్కడ వేయాలనే సందేహం వ్యక్తం చేయడంతో, ఆమె పోలింగ్ బూత్ ఎక్కడ ఉందో స్వయంగా చూపిస్తూ వివరించారు. అవసరమైతే అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సహాయం అందిస్తారని హామీ ఇచ్చారు.వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు వంటి ప్రత్యేకంగా సహాయం అవసరమైన ఓటర్ల కోసం ప్రత్యేక సదుపాయాలను కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు కమిషనర్ వెల్లడించారు. ప్రతి ఓటరు భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఏ అనుమానాస్పద పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేలా పటిష్ఠ నిఘా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కడా రద్దీ లేకుండా, క్రమబద్ధంగా ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకునేలా పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పండుగగా భావించే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరికీ సురక్షిత వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్...

### ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణ... పోలింగ్ ప్రక్రియ పై ఆరా..




గోదావరిఖని **(ఆకాంక్ష) డిసెంబర్ 11 :** రామగుండం కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం పరిశీలించారు. మంథని మండలం గుంజపడుగు, నాగారం, చిల్లపల్లి సహా పలు పోలింగ్ కేంద్రాలను కమిషనర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, క్యూలైన్ల వ్యవస్థ, వృద్ధులు దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను సమీక్షించారు.పోలింగ్ ప్రక్రియ పూర్తిగా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతున్నదని పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ కమిషనర్ ఆరాతీశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు, సిబ్బందికి ప్రత్యేక సూచనలు అందించారు. ఓటర్లతో కూడా మాట్లాడిన కమిషనర్, ఎవరికైనా ఇబ్బందులు ఎదురైన వెంటనే అక్కడే ఉన్న పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల శాంతి భద్రత కోసం కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు, ఓటర్లు భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.మొత్తం పోలింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, ఓటింగ్ ముగిసిన తర్వాత కౌంటింగ్, ఫలితాల వెల్లడి సమయంలో కూడా సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు...

### జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

రాజన్నసిరిసిల్ల. **(ఆకాంక్ష) డిసెంబర్ 11 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఉదయాన్నే పోలింగ్ ప్రారంభమైన తర్వాత జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించిన ఎస్పీ, అక్కడి పరిస్థితులను సమీక్షించారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడిన ఎస్పీ, ఓటర్లు ఎలాంటి ఒత్తిడులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏ చిన్న అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఓటరికి నిస్సంకోచంగా ఓటు వేసే అవకాశాలు కల్పించాలని సూచించారు.ఎన్నికల నేపథ్యంలో పోలీసులు పెట్రోలింగ్ వాహనాల ద్వారా నిరంతరం పర్యటిస్తూ శాంతి భద్రతలపై కఠిన నిఘా ఉంచుతున్నారు. ప్రత్యేక పోలీసు బృందాలు కీలక ప్రాంతాల్లో మోహరించబడ్డాయని ఎస్పీ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంచినట్లు ఆయన వివరించారు.జిల్లాలో ఎక్కడా ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా జరుగుతుండటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పండుగలా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఎస్పీ పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ చివరి వరకు ఇదే విధమైన ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే చేసినట్లు తెలిపారు.

## మద్యం మత్తులో బ్యాలెట్ పేపర్లను మింగేసిన వృద్ధుడు...

### కోరుట్ల మండలం వెంకటాపూర్ పోలింగ్ కేంద్రంలో గందరగోళం...



జగిత్యాల. **(ఆకాంక్ష) డిసెంబర్ 11 :** జగిత్యాల జిల్లాలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విచిత్ర ఘటన చోటుచేసుకుంది. కోరుట్ల మండలం వెంకటాపూర్ పోలింగ్ కేంద్రంలో గురువారం ఓటరైన వృద్ధుడు మద్యం మత్తులో బ్యాలెట్ పేపర్లను మింగేసి హల్‌చల్‌కు కారణమయ్యాడు.పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో తన వరస వచ్చిన వెంటనే బ్యాలెట్ పత్రాన్ని తీసుకున్న వృద్ధుడు, బాక్స్‌లో వేయకుండా నేరుగా నోట్లో పెట్టుకుని మింగేశాడు. దీనితో కొద్దిసేపు పోలింగ్ కేంద్రంలో కలకలం రేగింది. అక్కడున్న పోలింగ్ అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు ఆశ్చర్యపోయి వెంటనే అతడిని బయటకు తీసుకువచ్చి స్థితిగతులు తెలుసుకున్నారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించిన పోలింగ్ సిబ్బంది, వృద్ధుడిని పోలీసుల వ్యక్తిగత భద్రతకు అప్పగించారు. అనంతరం పోలీసులు అతడిని స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకు సంబంధిత చట్టపరమైన ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఘటనతో కొంతసేపు పోలింగ్ నిలిచిపోయినప్పటికీ, అనంతరం పరిస్థితులు సర్దుకుని తిరిగి పోలింగ్ సాధారణంగా కొనసాగింది. ఈ ఘటనతో గ్రామస్థులు, ఓటర్లు ఆశ్చర్యానికి గురయ్యారు

## కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించిన వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్...




రాజన్నసిరిసిల్ల. **(ఆకాంక్ష) డిసెంబర్ 11 :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ నం.5లో వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించారు. స్థానిక సంస్థల మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు పెద్ద ఎత్తున తరలివస్తుండగా, ప్రజాస్వామ్య పండుగలో భాగంగా ప్రజలతో కలిసి తాము కూడా పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు చూపుతున్న ఉత్సాహాన్ని పరిశీలిస్తే, ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం అనివార్యమై కనిపిస్తోందని అన్నారు. ఇటీవల జూబ్లిహిల్స్ ఎన్నికల్లో వచ్చిన ప్రజా తీర్పు గ్రామీణ వర్గాల్లో కూడా పునరావృతం అయ్యే స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి అనుసరించిన ధోరణి ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించిందని ఆయన అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ పనితీరును ఎత్తి చూపుతూ, తెలంగాణను అప్పుల బారిన పడేలా చేసిన పూర్వ ప్రభుత్వ నిర్ణయాల కారణంగా రాష్ట్రం ఆర్థికంగా భారీ ఎత్తున దెబ్బతిన్నదని, 8 లక్షల కోట్లకు పైగా అప్పులతో రాష్ట్రాన్ని కుదేలయ్యేలా చేశారని విమర్శలు గుప్పించారు.రాష్ట్రాన్ని ఆర్థికంగా పునరుద్ధరించేందుకు, ఆదాయ వనరులను పెంపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, వివిధ రంగాల్లో సంస్కరణలు చేపడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా హైద్రాబాద్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావడం తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచ దశలో పెంచిందని అన్నారు. '2047 రైజింగ్ తెలంగాణ' పేరిట నిర్వహించిన ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల ప్రతినిధులు 3 వేల మందికి పైగా హాజరవడం రాష్ట్ర సామర్థ్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి తలసరి ఆదాయం సంవత్సరానికి 24 లక్షలకు చేరేలా ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని, దానిని సాధించడానికి మార్గపటాన్ని సిద్ధం చేసి ముందుకు సాగుతోందని తెలిపారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, అందులో భాగంగా ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. పేదలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తేవడంపైన ముఖ్యమంత్రి అత్యంత కృషి చేస్తున్నారని తెలిపారు.అదే సమయంలో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు గ్లోబల్ సమ్మిట్ విజయం పట్ల అంగీకరించలేక తప్పుదారి పట్టించే ప్రచారం చేయడం విచారకరమని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి సబ్బంద వర్గం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారని, దానికి వ్యతిరేకంగా దుబాయి కేంద్రంగా సోషల్ మీడియాలో విద్వేషపు ప్రచారాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారని, ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ మరోసారి తెలంగాణలో అధికారంలోకి వస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## విటమిన్ ఇ మనకు ఎందుకు అవసరం..?

### రోజుకు ఎంత కావాలి..? వేటిని తినాలి..?

హైదరాబాద్ :**(ఆకాంక్ష) డిసెంబర్ 11 :** దవిటమిన్లు అనగానే చాలా మంది ఎ, బి, సి, డి విటమిన్లను గుర్తుకు తెచ్చుకుంటారు. కానీ ఇవే కాదు, ఇంకా అనేక విటమిన్లు మనకు కావల్సి ఉంటాయి. వాటిల్లో విటమిన్ ఇ కూడా ఒకటి. ఎ, డి విటమినల్లాగే విటమిన్ ఇ కూడా కొవ్వుల్లో కరుగుతుంది.



**విటమిన్ ఇ మనకు ఎందుకు అవసరం..?**

విటమిన్లు అనగానే చాలా మంది ఎ, బి, సి, డి విటమిన్లను గుర్తుకు తెచ్చుకుంటారు. కానీ ఇవే కాదు, ఇంకా అనేక విటమిన్లు మనకు కావల్సి ఉంటాయి. వాటిల్లో విటమిన్ ఇ కూడా ఒకటి. ఎ, డి విటమినల్లాగే విటమిన్ ఇ కూడా కొవ్వుల్లో కరుగుతుంది. కనుక విటమిన్ ఇ మన శరీరానికి లభించాలంటే శరీరంలో తగినంత కొవ్వు ఉండాలి. లేదా కొవ్వు పదార్థాలతో కలిపి దీన్ని తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల విటమిన్ ఇ ని శరీరం సులభంగా శోషించుకుంటుంది. ఇక విటమిన్ ఇ వాస్తవానికి విటమినే అయినప్పటికీ ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. కనుక మనకు ఇది రెండు విధాలుగా లాభాలను అందిస్తుంది. ఓ వైపు విటమిన్ ఇ గా పనిచేస్తూనే మరోవైపు యాంటీ ఆక్సిడెంట్ ప్రయోజనాలను అందిస్తుంది. ఇక విటమిన్ ఇ వల్ల మన శరీరం అనేక జీవక్రియలను సక్రమంగా నిర్వహిస్తుంది. అలాగే ఇది లోపిస్తే పలు లక్షణాలు, సంకేతాలను మన శరీరం తెలియజేస్తుంది.

**అనేక అవసరాలకు..**

విటమిన్ ఇ మనకు చాలా స్వల్ప మోతాదులో అవసరం అవుతుంది. కానీ ఇది అనేక రకాల పనులను నిర్వర్తిస్తుంది. విటమిన్ ఇ వల్ల వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపు లేదా అల్జీమర్స్ రాకుండా ఉండాలంటే విటమిన్ ఇ ఉండే ఆహారాలను రోజూ తినాలి. విటమిన్ ఇ వల్ల మూత్ర పిండాల పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త నాళాల్లో కొవ్వు గడ్డ కట్టకుండా ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్‌లు రాకుండా నివారించవచ్చు. అలాగే మెదడు పనితీరుకు, మెదడు యాక్టివ్‌గా ఉండేందుకు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగేందుకు, చర్మాన్ని సంరక్షించేందుకు, పురుషుల్లో ఉండే నపుంసకత్వ సమస్యను తగ్గించేందుకు, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచేందుకు కూడా విటమిన్ ఇ మనకు సహాయం చేస్తుంది.

**విటమిన్ ఇ లోపిస్తే..**

విటమిన్ ఇ లోపిస్తే మెదడు పనితీరు మందగిస్తుంది. మతిమరుపు పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి తగ్గుతాయి. యాక్టివ్‌గా ఉండలేరు. చురుకుదనం పోతుంది. ఆలోచనా శక్తి సన్నగిల్లుతుంది. చర్మం పొడిగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు, దురదలు వస్తాయి. శిరోజాలు చిట్లిపోయి అందవిహీనంగా మారుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు తగ్గిపోతుంది. నాడులు లేదా కండరాల నొప్పులు తరచూ వస్తుంటాయి. కొందరికి నీరసంగా ఉండి బలహీనంగా మారుతారు. చిన్న పని చేసినా అలసిపోతారు. కొందరికి గుండె కండరాలపై భారం పడి హార్ట్ ఎటాక్ వచ్చే చాన్స్ ఉంటుంది. కండరాలు క్షీణిస్తాయి. చిన్నారులు అయితే చదువుల్లో వెనుకబడతారు. కొందరికి కంటి చూపు మందగిస్తుంది. రాత్రి పూట రేచీకటి వచ్చే అవకాశాలు ఉంటాయి.

**ఎంత అవసరం, ఏమేం తినాలి..?**

విటమిన్ ఇ వయస్సును బట్టి రోజుకు అవసరం అయ్యే పరిమాణం మారుతుంది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 6 నెలల వయస్సు ఉన్నవారికి రోజుకు 3 మిల్లీగ్రాముల విటమిన్ ఇ అవసరం అవుతుంది. అలాగే 6 నుంచి 12 నెలల వయస్సు ఉంటే. 4 మిల్లీగ్రాములు, 1 నుంచి 3 ఏళ్ల లోపు వారికి 6 మిల్లీగ్రాములు, 4 నుంచి 10 ఏళ్ల వయస్సు వారికి 7 మిల్లీగ్రాములు, ఆ పైన వయస్సు ఉండే వారికి రోజుకు 10 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ అవసరం అవుతుంది. ఇక విటమిన్ ఇ లోపం ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడుకోవచ్చు. అలాగే పలు ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలు, గుమ్మడి విత్తనాలు, బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్, పల్లీలు, సోయాబీన్స్, పాలకూర, బ్రోకలీ వంటి ఆహారాలను తింటుంటే విటమిన్ ఇ అధికంగా లభిస్తుంది. దీంతో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ఇల్లెందు ఏరియాలో సింగరేణి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు..





ఇల్లెందు. **(ఆకాంక్ష) డిసెంబర్ 11 :** ఇల్లెందు ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో సింగరేణి కోలరీస్ కంపెనీ లిమిటెడ్ (సిసిఎల్) ఆధ్వర్యంలో 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు%-%2025 గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీఎం సెంట్రల్ వర్క్‌షాప్ ఎం. దామోదర్ రావు, ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు అధికారులు రక్షణ జెండాను ఆవిష్కరించగా, అనంతరం అధికారులు, ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. పని చేసే ప్రతి దశలో సురక్షిత వాతావరణం నెలకొనేలా అందరూ కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం సెంట్రల్ వర్క్‌షాప్ జీఎం ఎం. దామోదర్ రావు, జీఎం వి. కృష్ణయ్య మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు అంటే ఒక వారం రోజులు మాత్రమే కాదు. మైనింగ్ రంగంలో ప్రతి క్షణం రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రమాదాల అవకాశాలు మరింత పెరుగుతాయి. కాబట్టి ప్రతి పనిని పూర్తి జాగ్రత్తతో, నిర్దిష్ట నియమావళిని పాటిస్తూ చేయాలని సూచించారు.ఇంటి నుండి వర్క్‌షాప్‌కు బయలుదేరే ముందు ప్రతి ఉద్యోగి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పనిలోకి ప్రవేశించే ముందు పి.వీ.ఈ. కిట్టును సక్రమంగా ధరిస్తే ప్రమాదాల్ని గణనీయంగా తగ్గించవచ్చు. ప్రతి ఉదయం డిస్ట్రిబ్యూషన్ పాయింట్‌లో ప్రమాద నివారణ ప్రతిజ్ఞ చేయడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఎస్.ఓ.పి., ఎస్.ఎం.పీ.లను ప్రతిరోజూ ఆచరణలో ఉంచితే వర్క్‌ప్లేస్ మరింత సురక్షితంగా మారుతుందని వివరించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, పరికరాల నిర్వహణ, జాగ్రత్తలు, పద్ధతులు తదితర అంశాలపై రెండు జీఎంలు సుదీర్ఘంగా ఉద్యోగులకు సూచనలు ఇచ్చారు. అనంతరం వర్క్‌షాప్‌లోని పరికరాలను అధికారులు స్వయంగా పరిశీలించారు. పరికరాలపై అడిగిన ప్రశ్నలకు తక్షణం సమాధానం చెప్పిన ఉద్యోగులకు అక్కడికక్కడే బహుమతులు అందజేశారు.టెక్నీషియన్లు, సూపర్‌వైజర్లు, ఇన్‌చార్జ్‌లకు అధికారులు పలు సూచనలు అందజేశారు. వర్క్‌షాప్‌లో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు, శ్రద్ధ, అప్రమత్తత ఎంతో ముఖ్యం అని పేర్కొన్నారు. ఉద్యోగులు రక్షణ ప్రమాణాలను పాటిస్తే ఉత్పాదకత పెరగడంతోపాటు, వర్క్‌షాప్‌లో నాణ్యత ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని తెలిపారు. రక్షణ పక్షోత్సవాల నేపథ్యంలో వారంతా వివిధ అవగాహన కార్యక్రమాలు, రక్షణ డ్రిల్స్, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏరియా అధికారులు వెల్లడించార

## విధి నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్‌కు గుండెపోటు...

సూర్యాపేట.(ఆకాంక్ష) డిసెంబర్ 11 : సూర్యాపేట జిల్లా నూతన కల్ మండలం మిర్యాల గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో ఎన్నికల డ్యూటీలో ఉన్న హెడ్‌కానిస్టేబుల్ యాదగిరి అనారోగ్యానికి గురై స్థానికులను, పోలీసు సిబ్బందిని కలవరపరిచిన ఘటన చోటు చేసుకుంది. పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో అకస్మాత్తుగా ఛాతినొప్పి ఏర్పడటంతో ఆయన నేలపై కుప్పకూలినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ఘటన జరిగిన వెంటనే అక్కడే బందోబస్తులో ఉన్న పోలీసులు అప్రమత్తమై వెంటనే సీపీఆర్ అందించారు. ప్రాథమిక చికిత్సతో ఆయన శ్వాస తిరిగి వచ్చినప్పటికీ పరిస్థితి ఆందోళనకరంగానే ఉండటంతో వెంటనే అంబులెన్స్ ద్వారా సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రస్తుతం ఆయనకు అత్యవసర చికిత్స అందిస్తూ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.ఎన్నికల నేపథ్యంలో అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాల్లో భద్రతా, వైద్య ఏర్పాట్లు చేసినప్పటికీ ఇలాంటి అత్యవసర ఆరోగ్య సమస్యలు ఎదురుకావడం విచారకరమని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది ఆరోగ్యంపై అధికారులు మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. స్థితిగతులపై జిల్లా ఎన్నికల అధికారులు సమాచారం సేకరిస్తున్నారు. పోలీసులు తమ సహోద్యోగి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

## కొనిజర్ల మండలంలో కాంగ్రెస్ కార్యకర్త ఇంటికి నిప్పు...

ఖమ్మం. (ఆకాంక్ష) డిసెంబర్ 11 : ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం కొండవనమాల గ్రామంలో రాజకీయ ఉద్రిక్తతలకు తావిచ్చే ఘటన చోటుచేసుకుంది. కాంగ్రెస్ కార్యకర్త సింగాల వెంకటేశ్వర్లు నివాసానికి గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి నిప్పంటించారు. క్షణాల్లో మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు అలర్ట్‌గా బయటకు రావడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది.గ్రామస్థుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇంటిలోని గృహోపకరణాలు, పత్రాలు సహా విలువైన వస్తువులన్నీ కాలిపోయాయి. కుటుంబం ఆస్తి నష్టం లక్షల్లో ఉందని అంచనా. అయితే రాజకీయ కక్షల నేపథ్యంలోనే ఇంటికి నిప్పుపెట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల గ్రామ రాజకీయాల్లో వున్న ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఈ సంఘటన చోటు చేసుకోవడం ఆందోళనకరంగా ఉందని వారు తెలిపారు. వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా వ్యవహరిస్తుండటమే లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగి ఉండొచ్చని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామ పరిసరాల్లో సీసీ కెమెరాల ఫుటేజ్ సేకరించడంతో పాటు అనుమానితులను విచారిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అదనపు బలగాలను అప్రమత్తంగా మోహరించారు. పోలీసులు ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదని హెచ్చరించారు. కుటుంబ సభ్యులు అయితే ఈ దాడితో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. “రాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో బయటకు పరుగులు పెట్టాం. మాకు ప్రాణాపాయం తప్పింది కానీ మా ఇల్లు, మా కష్టార్జిత సంపాద్యంతా బూడిదైపోయింది” అంటూ కన్నీరు మున్నీరవుతున్నారు.ఈ ఘటనపై కాంగ్రెస్ నాయకులు మండిపడి మాట్లాడారు. పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిందితులను వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ.1,000 కోట్లు మంజూరు చెయ్యాలి...

### ఏబీవీపీ నేతృత్వంలో విద్యార్థుల ఆందోళన...




హన్మకొండ. (ఆకాంక్ష) డిసెంబర్ 11 : వరంగల్ నగరంలోని కాకతీయ విశ్వవిద్యాలయ ద్వితీయ గేటు వద్ద గురువారం ఏబీవీపీ నేతృత్వంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. విశ్వవిద్యాలయానికి అత్యవసరంగా రూ.1,000 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టాలని ఏబీవీపీ యూనివర్సిటీ అధ్యక్షుడు ఉబ్బటి హరికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆందోళన సందర్భంగాహరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి పునాది అయిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం మంజూరు చేసిన 1000 కోట్ల నిధులను గుర్తు చేస్తూ, అలాంటి అనుబంధం ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయానికి కూడా సమానంగా నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. 50 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ విశ్వవిద్యాలయంలో కనీస వసతులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు.కేయూలో చదువుతున్న విద్యార్థులలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వంటి బడుగు బలహీన వర్గాలకు చెందిన వారేనని, వారికి సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం తీవ్ర విచారకరమని తెలిపారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు ఇప్పటికీ వసతి గృహం లేకపోవడం విద్యార్థినులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని హరికృష్ణ పేర్కొన్నారు.అదేవిధంగా, 470 రెగ్యులర్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయకపోవడం, మరోవైపు ఫీజులను ఇష్టారాజ్యంగా పెంచి విద్యార్థులను కష్టాల్లోకి నెట్టడం అన్యాయమని చెప్పారు. ఈ సమస్యలన్నింటినీ అర్థం చేసుకుని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కాకతీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించాలని హరికృష్ణ డిమాండ్ చేశారు.ఆందోళన కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యదర్శి మేకల జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షుడు ఫణీంద్ర, ఉమేష్, మధు, రవితేజ, మల్లేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సును అడ్డుకొని మద్యం మత్తు హంగామా...

### ఇద్దరు యువకులు అరెస్ట్



బెంగళూరు. (ఆకాంక్ష) డిసెంబర్ 11 : కర్ణాటక రాష్ట్రంలోని మాండ్య జిల్లా బసవనహళ్లి వద్దరహళ్లి రోడ్డుపై మద్యం మత్తులో ఇద్దరు యువకులు సృష్టించిన హంగామా తీవ్ర కలకలం రేపింది. స్కూల్ బస్సును అడ్డగించడం, డ్రైవర్‌ను బెదిరించడం, విద్యార్థుల భద్రతను ప్రమాదంలో పెట్టడం వంటి ఘటనపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో, గిరీష్ (20), కిరణ్ (20) అనే ఇద్దరు యువకులు స్కూటీని రోడ్డు మధ్యలో నిలిపి, కిక్కేరి నుంచి సమీప గ్రామాలకు విద్యార్థులను తీసుకెళ్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సును ఆపేశారు. మద్యం మత్తుతోపాటు గంజాయి మత్తులో ఉన్నట్లు తెలుస్తోంది. స్కూల్ బస్సును ఆపిన అనంతరం, బస్సులో ప్రయాణిస్తున్న 9వ తరగతి విద్యార్థినిని కిందకు దించాలని వారు డ్రైవర్‌ను బలవంతం చేశారనే విషయం వీడియోలో నమోదైంది. ఈ ప్రక్రియలో డ్రైవర్‌పై వారు దుర్భాషలాడి, స్కూల్ సిబ్బందిని బెదిరించారు. హఠాత్తుగా జరిగిన ఈ హంగామాతో బస్సులోని విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు.డ్రైవర్ ధైర్యంగా ఈ ఘటనా వీడియోను రికార్డ్ చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. వీడియో బయటకు రావడంతో ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.వీడియో ఆధారంగా స్కూల్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు వెంటనే స్పందించి నిందితులైన ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. వారిపై పోక్సో చట్టంతో పాటు పలు ఇతర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్టు మాండ్య జిల్లా పోలీసులు తెలిపారు.ఈ ఘటన మరోసారి విద్యార్థుల భద్రతపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. విద్యాసంస్థలు, పోలీస్ శాఖలు, తల్లిదండ్రులు సమన్వయంతో కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మంచిర్యాలలోని గౌతమి నగర్‌లో టీఎన్జీవో నేత ఇంట్లో అగ్నిప్రమాదం...



మంచిర్యాల .(ఆకాంక్ష) డిసెంబర్ 11 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గౌతమి నగర్‌లో గురువారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి నివాసంలోని పై అంతస్తులో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో ఒక్కసారిగా మంటలు ప్రబలడంతో పరిసరాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఉదయం సమయంలో ఇంటి పైన భారీగా పేలుడు శబ్దం వినిపించడంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. వెంటనే పైభాగం నుంచి దట్టమైన పొగ ఎగసిపడుతుండటం గమనించిన వారు అగ్నిమాపక శాఖకు, పోలీసులకు సమాచారం అందించారు.సూచన అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. కొద్దిసేపటి పాటే పరిస్థితిని నియంత్రణలోకి తెచ్చి, మంటలు ఇతర భాగాలకు విస్తరించే ప్రమాదాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఇంటి పై భాగంలోని గదిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎయిర్ కండీషనర్ పేలి పోయిందని, దాంతో మంటలు చెలరేగాయని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రమేష్ బాబు తెలిపారు. గదిలో ఉన్న పలు గృహోపకరణాలు, సామాగ్రి పూర్తిగా దగ్ధమైనట్లు పేర్కొన్నారు.మొత్తం ఆస్తి నష్టం దాదాపు రూ. 2.5 లక్షల మేర జరిగి ఉంటుందని ఫైర్ అధికారులు అంచనా వేశారు. ఘటన జరిగిన సమయంలో ఇంటి సభ్యులు కింద అంతస్తులో ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. మంటలు వేగంగా వ్యాపించినప్పటికీ సమయోచితంగా స్పందించిన అగ్నిమాపక సిబ్బంది, పోలీసుల చర్యలు ప్రమాదాన్ని మరింత విస్తరించకుండా చేశాయి. సహాయక చర్యల్లో ఫైర్ సిబ్బంది రమేష్ బాబు, రాజేందర్, రమేష్ శ్రీకాంత్, రమేష్ తదితరులతో పాటు పోలీసు సిబ్బందిలో తిరుపతి, రాకేష్ పాల్గొన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## ఇంక్లైన్‌లో ఘనంగా 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు...







గోదావరిఖని .(ఆకాంక్ష) డిసెంబర్ 11 : సింగరేణి సంస్థలో రక్షణ ప్రమాణాలు, భద్రతా చర్యలు, కార్మికుల సురక్షిత పని వాతావరణం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతి ఏడాది నిర్వహించే రక్షణ పక్షోత్సవాలు ఈసారి జిడికే11 ఇంక్లైన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించారు. ఆర్జీ1 ఏరియాలోని జిడికే 11 ఇంక్లైన్ ప్రాంగణంలో జరిగిన 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలకు ప్రముఖ అధికారులు, యూనియన్ నాయకులు, రక్షణ కమిటీ సభ్యులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం ప్రత్యేక ఏర్పాట్ల మధ్య జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేట్ సేఫ్టీ జీఎం సాయిబాబు, ఎన్విరాన్మెంట్ కార్పొరేట్ జీఎం మరియు తనిఖీ కన్వీనర్ సైదులు, ఆర్జీ%-1 జీఎం లలిత్ కుమార్, ఎఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య హాజరయ్యారు. మొదటగా అతిథులు రక్షణ జెండాను ఆవిష్కరించి పక్షోత్సవాలను ప్రారంభించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు ప్రతి సంవత్సరం కార్మికుల్లో రక్షణపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించే సమీక్షా కార్యక్రమాలని, గనుల ప్రాంతాల్లో చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున ప్రతి కార్మికుడు తన పనిలో పూర్తిస్థాయి జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాలు ఎంత ముఖ్యమో, భద్రత కూడా అంతే ముఖ్యమని చెప్పారు.సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల భద్రత రెండూ పరస్పర సంబంధమై ఉన్నాయని పేర్కొన్నారు.రక్షణపై అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సేఫ్టీ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, గనుల్లో రక్షణ మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రస్తుత పరిస్థితుల్లో అవసరమైన జాగ్రత్తలు, కార్మికుల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమం అనంతరం రక్షణ కమిటీ సభ్యులు జిడికే11 ఇంక్లైన్ అండర్‌గ్రౌండ్ 1 సీంను సందర్శించారు. అక్కడి రూఫ్, సైడ్ పరిస్థితులు, తీసుకుంటున్న భద్రతా చర్యలు, పని ప్రదేశాల్లో అనుసరిస్తున్న రక్షణ ప్రమాణాలను సమీక్షించారు. కార్మికులతో మాట్లాడి రక్షణపై వారికి ఉన్న అవగాహనను తెలుసుకున్నారు. సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం మధుసుదన్, యస్.ఓటీ జీఎం చంద్రశేఖర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, కమిటీ సభ్యులు పి.శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, బి.దేశాయ్, మహేందర్, షైక్ కమ్రుద్దిన్, సునీల్ కుమార్, ఆదినారాయణ, వెంకటస్వామి, గని మేనేజర్ మల్లేశం, గ్రూప్ ఇంజనీర్ రాందాస్, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, యూనియన్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు...

### కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానంచిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య..



బెల్లంపల్లి(ఆకాంక్ష) డిసెంబర్ 11 : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలంలోని మాధారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు చోటు చేసుకున్నాయి. ప్రజావ్యతిరేక పాలనకు ముగింపు పలకాలని, రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావలసిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.మాధారం గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ నాయకులతో పాటు ఇతర పార్టీలకు చెందిన 50 మందికిపైగా యువత, కార్యకర్తలు, గ్రామస్థులు దుర్గం చిన్నయ్య సమక్షంలో గులాబీ కండువా కప్పించుకొని బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ బలపాటు కోసం ప్రతి గ్రామంలో ప్రజలు ముందుకు వస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ...ప్రజలు ఏం కోరుకుంటున్నారో ప్రజలే చెబుతున్నారు. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల వల్లే తిరిగి బీఆర్ఎస్‌కు ప్రజాభిమానమే పెరుగుతోంది. గ్రామస్థాయిలోనూ ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరడం ప్రజల అభిప్రాయానికి నిదర్శనం అని అన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొత్తగా చేరిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామాభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ చేరికలలో ముఖ్యంగా మాధారం గ్రామపంచాయతీకి చెందిన సీపీఐ నాయకులు మలిశెట్టి సత్యనారాయణ, ఆరేపెల్లి శషికుమార్, యూత్ సభ్యులు భీముడు, చరణ్, సౌమ్య, అలాగే దాదాపు 10 మంది యూత్ కార్యకర్తలు ఉండటం ప్రత్యేకం. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫోన్ మాట్లాడొద్దు అన్నందుకు నిద్రిస్తున్న భర్తపై గొడ్డలితో దాడి..

### చికిత్స పొందుతూ మృతి చెందిన రాజారావు...



అల్లూరి సీతారామరాజు. (ఆకాంక్ష) డిసెంబర్ 11 :అల్లూరి సీతారామరాజు జిల్లా,చింతపల్లి మండలం మేడూరు గ్రామంలో కన్న కూతుర్లు, కుమారుడి కళ్ల ముందే దారుణం వెలుగు చూసింది. దాంపత్య జీవితంలో చిన్నపాటి మాటామాటలతో మొదలైన గొడవ చివరకు భర్త ప్రాణాలు తీశే స్థాయికి చేరింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మేడూరు గ్రామానికి చెందిన రాజారావు(45), భార్య దేవి మధ్య కొంతకాలంగా కలహాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా దేవి ప్రతిరోజూ ఫోన్‌లో ఎక్కువసేపు మాట్లాడుతున్నారని రాజారావు తరచూ మందలించేవాడు. ఎవరితో అంత సేపు మాట్లాడుతున్నావు “నీకు పని పాట లేదా?”, “ఎప్పుడు చూసినా ఫోన్‌నే చూస్తావు” అంటూ రాజారావు చెప్పిన మాటలు దేవికి బాధ కలిగించాయి.ఈ విషయమే దంపతుల మధ్య వివాదాలకు కేంద్రబిందువుగా మారింది. మాట మాట పెరిగి గురువారం తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.కోపం పెంచుకున్న దేవి, నిద్రలో ఉన్న రాజారావుపై గొడ్డలితో దాడి చేసినట్లు పోలీసులు వెల్లడించారు. తలపై బలంగా పడ్డ గాయం రాజారావును తీవ్రంగా గాయపరిచింది. గాయపడ్డ రాజారావును ఆయన కొడుకు, కూతురు తొలుత చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉందని గుర్తించిన వైద్యులు వైజాగ్ కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. అయితే కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ రాజారావు మరణించినట్లు సమాచారం. దాడికి కారణాలు, దాంపత్య విభేదాల తీవ్రతపై పూర్తి సమాచారం కోసం పోలీసులు దేవిని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపించారు.ఈ ఘటనతో మేడూరు గ్రామస్తుల్లో విషాదం నెలకొంది. “చిన్నపాటి మాటపైనే ఇంత పెద్ద దారుణమా?” అంటూ గ్రామస్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా తొలి విడుత పోలింగ్...



హైదరాబాద్.(ఆకాంక్ష) డిసెంబర్ 11 : రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుత ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంటతో పూర్తయ్యింది. పలుచోట్ల ఒంటిగంట వరకు క్యూలో ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం కానున్నది. రాత్రి వరకు పోలింగ్ ఫలితాలు ప్రకటించి.. ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించనున్నారు. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు పోలింగ్‌ను పర్యవేక్షించారు.తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. 12,960 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారులను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను.. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నట్లు చెప్పారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆధిపత్యం....



మహబూబ్‌నగర్. (ఆకాంక్ష) డిసెంబర్ 11 : మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు దారుల విజయ పరంపర కొనసాగుతోంది. మండలాల వారీగా వెల్లువెత్తిన ఫలితాల్లో గులాబీ దళం బలాన్ని మరోసారి ప్రజలు ప్రకటించినట్లు కనిపిస్తోంది.మహమ్మదాబాద్ మండలం ఎలకిచెరువు తండాలో బీఆర్ఎస్ మద్దతుదారుడు సోమ్లా సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. తువ్వగడ్డ తండాలో కాంగ్రెస్ మద్దతుదారుడిపై 66 ఓట్లు ఆధిక్యంతో చాందిని శంకర్ గెలుపొందారు.రాజాపూర్ మండలంలో కూడా బీఆర్ఎస్ ప్రభంజనం కొనసాగింది. రాఘవపూర్, దోండ్లపల్లి, చౌక్కం పేట్, కుతినేపల్లి, కోర్ర తండా గ్రామాల్లో గులాబీ జెండా ఎగురులేసింది. రంగారెడ్డిపల్లి సర్పంచ్ స్థానాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి బాలవర్దన్ రెడ్డి కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ మద్దతుదారుడిపై 303 ఓట్ల మెజారిటీతో ఆయన విజయం సాధించారు.లాల్యానాయక్ తండాలో ప్రతాప్ నాయక్ సర్పంచ్‌గా ఎన్నిక కాగా, వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మద్దతుదారుడు తగుల్ల కొండల్ యాదవ్ 300 ఓట్ల భారీ తేడాతో గెలుపొందారు. మహబూబ్‌నగర్‌తో పాటు పరిసర మండలాల్లో బీఆర్ఎస్ మద్దతుదారుల విజయాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి.

## నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండలో ఓ వార్డులో నిలిచిపోయిన ఓటింగ్...



నాగర్ కర్నూల్. (ఆకాంక్ష) డిసెంబర్ 11 : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండలో ఓ వార్డులో ఓటింగ్ నిలిచిపోయింది. మండలం కుప్పగండ్ల గ్రామ పంచాయతీలోని పదో వార్డులో అభ్యర్థికి గుర్తు కేటాయించ లేదు. వార్డు సభ్యుడి ఎన్నికకు ముగ్గురు అభ్యర్థులు పోటీ చేశారు. అయితే, ఎన్నికల సంఘం తరఫున వచ్చిన బ్యాలెట్ పత్రాలత్లో యాదయ్య అనే అభ్యర్థికి కేటాయించిన గుర్తు కనిపించలేదు. దాంతో ఓటర్లంతా షాక్ అయ్యారు. ఒక అభ్యర్థికి గుర్తు కేటాయించపోవడంతో సదరు అభ్యర్థి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలింగ్‌ను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు

## ఎమ్మెల్యే కడియంను నీలదీసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు...



వరంగల్. (ఆకాంక్ష) డిసెంబర్ 11 :వేలేరు మండలంలో స్థానిక ఎన్నికల ప్రచారం ఉత్కంఠ భరితంగా సాగుతోంది.గురువారం వెలేరులో నిర్వహించిన ప్రచార సభలో బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్ అభ్యర్థి ఇట్టబోయిన భూపతిరాజు ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తేనే గ్రామపంచాయతీకి నిధులు వస్తాయని ఎమ్మెల్యే శ్రీహరి చెప్పడం అత్యంత బాధాకరమని, ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని భూపతిరాజు మండిపడ్డారు. ఎమ్మెల్యే తాను నిధులు తెచ్చి అభివృద్ధి చేసినట్టు చెప్పుకోవడం అసత్య ప్రచారం అని, వేలేరు మండలం ఏర్పాటు, సాగునీరు అందుబాటులోకి రావడం వంటి ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషి ఫలితమని బీఆర్ఎస్ నేతలు వివరించారు. వేలేరు రైతుల కష్టాలు, ముఖ్యంగా యూరియా బస్తాల కొరత తీవ్రంగా ఉన్నా, ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాత్రం ఈ సమస్యను పరిష్కరించే దిశగా చిత్తశుద్ధి చూపడం లేదని భూపతిరాజు విమర్శించారు.ఒక అధికారి కాంగ్రెస్ పక్షాన వ్యవహరించటం ప్రజాస్వామ్యానికి హాని చేస్తోందని,ఇలాంటి వ్యవహారాన్ని సహించబోమని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. అధికారుల ప్రవర్తనపై ప్రజలు కళ్లప్పగించి చూస్తున్నారని, ఇక్కడ జరిగే ప్రతీ చర్యను గమనిస్తూ నిర్ణయం తీసుకుంటారని వారు తెలిపారు. ఎన్నికల నడుమ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసే మోసపూరిత వ్యాఖ్యలను ప్రజలు నమ్మరాదని హితవు పలికిన భూపతిరాజు, బీఆర్ఎస్ అభ్యర్థులే గ్రామ అభివృద్ధి సాధించగలరని, ఆ అవకాశాన్ని ప్రజలు మరోసారి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేలేరు మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు, నాయకులు సూత్రపు సంపత్, ఫారూఖ్, సదానందం, మహిళ శాఖ అధ్యక్షురాలు స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# చలికాలంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలా? ఇవి తప్పక ట్రై చేయండి!



వాతావరణంలో మార్పులు మానవ శరీరాన్ని ప్రభావితం చేస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉన్నట్లైతే సీజనల్ వ్యాధులు కూడా వేధిస్తాయి. ముఖ్యంగా చలికాలంలో ఇమ్యూనిటీ తగ్గుతుంది. దీంతో చలి, పొడి గాలి, వైరస్‌లు వేగంగా వ్యాపిస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే సులభమైన మార్పులతో మీ రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు. డాన్స్ చేయడమంటే మీకు ఇష్టమా.. అయితే మీలో ఈ లక్షణాలు ఉన్నట్లే? శీతాకాలంలో ఇమ్యూనిటీ తక్కువగా ఉంటే అతి త్వరగా జలుబు, దగ్గు, జ్వరం, వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ తరుణంలో ఆరెంజ్, నిమ్మ వంటి విటమిన్ %జ% కలిగిన ఫ్రూట్స్(మామిడి, జామ, కివి), ఒమెగా-3 కలిగిన చేపలు, స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీస్, బ్రోకోలీ, గ్రీన్ లీవ్స్, పాలకూర, పెరుగు, బాదం , సన్‌ఫ్లవర్ గింజలు, అల్లం, వెల్లుల్లి, గుడ్లు, పప్పులు, బీన్స్, పసుపు వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. ఇవి శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుందని వైద్య నిపుణులు సూచించారు. అల్లం, వెల్లుల్లి, పసుపు శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్ తగ్గించి ఇమ్యూనిటీ పెంచుతాయి. చలికాలంలో చల్లని వాటర్‌ను పూర్తిగా అవైడ్ చేయండి. గోరువెచ్చని నీరు ఎక్కువగా తాగండి. చలిలో నీరు తాగడం తగ్గిపోతుంది. గోరువెచ్చని నీరు జీర్ణక్రియకు, డిటాక్స్‌కు ఉపయోగకరం. చాలా మందికి 'టీ' తాగడం అలవాటు ఉంటుంది. ఈ తరుణంలో నార్మల్ 'టీ' కి బదులుగా అల్లం టీ, గ్రీన్ టీ వంటివి తీసుకోండి. రోజూ రాత్రి నిద్రకు ముందు పసుపు పాలు తీసుకోవడం వల్ల శరీరాన్ని వేడిగా ఉంచి ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. అలాగే, రోజుకు 7-8 గంటలు నిద్ర పోవాలి. నిద్ర ఇమ్యూన్ సిస్టమ్‌ని రీసెట్ చేస్తుంది. చలిలో బయటకు వెళ్లడానికి ఇష్టం ఉండదు. దీంతో రోజూ వ్యాయామం చేసేవాళ్లు కూడా అలాగే పడుకుంటారు. కనుక తేలికపాటి వ్యాయామం, యోగా చేయడం ఉత్తమమని ఆరోగ్య నిపుణులు సూచించారు. చలి కాలంలో వీచే ఈదురుగాలులు శరీరంలోని ఉష్ణోగ్రతను పూర్తిగా తగ్గిస్తోంది. ఇది ఇన్ఫెక్షన్స్‌కు అవకాశం ఇస్తుంది. కాబట్టి స్వెటర్, మఫ్లర్ వంటివి ధరించాలి. చాలా మందికి చలికాలంలో ఫ్లూ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వైద్యుడి సలహా మేరకు వ్యాక్సినేషన్ తీసుకోవడం మంచిది. ఈ లక్షణాలు ఉన్నాయా? అయితే మీకు వయసు అయిపోతున్నట్టే! నోట్: పైన తెలిపిన సమాచారం ఇంటర్నెట్ నుంచి స్వీకరించబడింది. మీ అవగాహన కోసం మాత్రమే అందిస్తున్నాం. ఏమైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించగలరు. 'దిశ' దీనిని ధృవీకరించలేదు.

# మెలటోనిన్ సప్లిమెంట్ల వాడకం.. గుండె వైఫల్యానికి దారితీయొచ్చు!




టెన్షన్స్ పెరిగిపోతున్నాయనో, నిద్ర పట్టడం లేదనో కొందరు మెలటోనిన్ సప్లిమెంట్లు వాడుతుంటారు. దీనివల్ల ప్రశాంతంగా నిద్రపోవచ్చునని, మైండ్ రిలాక్స్ అవుతుందని భావిస్తారు. కానీ ఇది చాలా హానికరం అంటున్నారు వైద్య నిపుణులు. మెదడులో మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపించి నిద్ర రావడానికి కారణం అయ్యే ఈ క్యాప్సూల్స్ వాడితే గుండె వైఫల్యం చెందే అవకాశముందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ 2025 సైటిఫిక్ సెషన్స్‌లో ప్రదర్శించిన ఒక అధ్యయనం వెల్లడించింది. ఆ వివరాలేమిటో చూద్దాం. సింగిల్స్‌కంటే మింగిల్సే ఎక్కువ..! చీటింగ్‌లకు వేదికవుతున్న డేటింగ్ యాప్స్! సైంటిఫిక్ అధ్యయనాల ప్రకారం.. మెలటోనిన్ సప్లిమెంట్లను ఏడాదికిపైగా వాడుతున్న వారిలోనే హార్ట్ ఫెయిల్యూర్స్ సంభవించే అవకాశాలు 90 % వరకు పెరుగుతున్నాయి. స్టడీలో భాగంగా యావరేజ్ ఏజ్ 56 ఏండ్లున్న 1,31,000 మంది నిద్రలేమి రోగుల హెల్త్ డేటాను నిపుణులు పరిశీలించారు. వీరిలో సుమారు 65,000 మంది కనీసం ఒక సంవత్సరం పాటు మెలటోనిన్ మాత్రలు వాడారు. అయితే వీటిని వాడని వారితో పోల్చితే, దీర్ఘకాలం వాడిన వారిలో 5 సంవత్సరాల్లో గుండె వైఫల్యం వచ్చే ప్రమాదం 90 శాతం ఎక్కువగా ఉందని, కనీసం 90 రోజుల వ్యవధితో రెండు సార్లు ప్రిస్క్రిప్షన్ తీసుకున్న వారిలో రిస్క్ 82 శాతం ఎక్కువగా కనిపించిందని పరిశోధకులు వెల్లడించారు. అంతేకాకుండా మెలటోనిన్ సప్లిమెంట్లు వాడుతున్న వ్యక్తులు గుండె వైఫల్యం కారణంగా ఆస్పత్రిలో చేరే అవకాశం 3.5 రెట్లు అధికంగా ఉంటున్నదని అధ్యయనాలు సూచిస్తున్నాయి. వైద్య నిపుణులను సంప్రదించకుండా, వారి సలహాలు లేకుండా మెలటోనిన్ మాత్రలు వాడకూడదని పేర్కొంటున్నాయి. లిగమనిక పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. అనుమానాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు.

# వింటర్ లో ఆటోఇమ్యూన్ సమస్యలు ఎందుకు పెరుగుతాయి..? నివారణ మార్గాలు ఏమిటి..?



ప్రకృతి అందంగా, ఆహ్లాదకరంగా ఉండే చలికాలం కొందరికి మాత్రం కష్టాలను తీసుకొస్తుంది. ముఖ్యంగా 'ఆటో ఇమ్యూన్' వ్యాధులతో బాధపడే వారికి ఈ చలికాలం అదనపు సవాలుగా మారుతుంది. చలి పెరిగే కొద్దీ ఈ వ్యాధుల లక్షణాలు తీవ్రమవడం, కీళ్ల నొప్పులు, వాపులు ఎక్కువ కావడం సాధారణంగా చూస్తుంటాం. అసలు చలికాలంలో ఈ సమస్యలు ఎందుకు పెరుగుతాయి? వాటిని ఎలా నివారించవచ్చో నిపుణులు ఏం చెప్తున్నారో చూద్దాం.. ఇది కూడా చదవండి..అధిక బరువు తగ్గాలంటే రోజుకి ఎన్ని క్యాలరీలు బర్న్ అవ్వాలి..? ఇది కూడా చదవండి.. బరువు తగ్గడం కోసం 'ఫేక్ ఫాస్టింగ్' ఉపయోగపడుతుందా..? ఇది కూడా చదవండి.. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవడానికి ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి..? చలికాలంలో లక్షణాలు తీవ్రమవడానికి కారణాలు.. ఆటోఇమ్యూన్ వ్యాధులలో, మన శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఆరోగ్యకరమైన కణాలనే శత్రువులుగా భావించి దాడి చేస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ సోరియాసిస్ లూపస్ థైరాయిడ్ సమస్యలు వంటివి ఈ కోవకే చెందుతాయి. చలికాలంలో ఈ లక్షణాలు పెరగడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి: చలి పెరిగే కొద్దీ రక్తనాళాలు కుంచించుకుపోతాయి. దీనివల్ల కీళ్ళు, కండరాలకు రక్త ప్రసరణ తగ్గి, కీళ్లలో నొప్పి బిగుతు వాపు పెరుగుతాయి. చలికాలంలో సూర్యరశ్మి తక్కువగా ఉండటం వల్ల మన శరీరంలో విటమిన్-డి ఉత్పత్తి తగ్గుతుంది. రోగనిరోధక వ్యవస్థను నియంత్రించడంలో విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది తగ్గడం వల్ల ఆటోఇమ్యూన్ ప్రతిస్పందనలు పెరిగే అవకాశం ఉంది.చలికాలంలో జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు త్వరగా వస్తాయి. ఇలాంటి ఇన్ఫెక్షన్లు ఆటోఇమ్యూన్ వ్యాధులు మరింత ఉగ్రరూపం దాల్చడానికి కారణం కావచ్చు. తక్కువ పగటి వెలుతురు వల్ల కొందరిలో 'సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్' లేదా నిరాశ వంటివి పెరగవచ్చు. ఒత్తిడి అనేది ఆటోఇమ్యూన్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. చలికి బయటకు వెళ్లడానికి ఇష్టపడక, ఇంట్లోనే ఉండిపోవడం వల్ల వ్యాయామం తగ్గి, కీళ్ల బిగుతు, బరువు పెరగడం వంటి సమస్యలు ఎక్కువ అవుతాయి. పాటించాల్సిన ముఖ్య చిట్కాలు.. చలికాలంలో ఆటోఇమ్యూన్ లక్షణాలను అదుపులో ఉంచుకోవడానికి మీరు మీ జీవనశైలిలో కొన్ని ముఖ్య మార్పులు చేసుకోవడం చాలా అవసరం. వెచ్చదనం, విశ్రాంతి.. ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా స్వెటర్లు, మఫ్లర్లు, చేతి తొడుగులు ధరించండి. ముఖ్యంగా కీళ్ళనువెచ్చగా ఉంచడం ముఖ్యం. నొప్పి, బిగుతు ఎక్కువగా ఉన్న కీళ్లపై వేడి పట్టీ లేదా హీటింగ్ ప్యాడ్‌ను ఉపయోగించడం ఉపశమనం కలిగిస్తుంది. ప్రతిరోజూ వేడి నీటి స్నానం చేయడం వల్ల కండరాలు రిలాక్స్ అయ్యి, కీళ్ల బిగుతు తగ్గుతుంది. ఆహారం, పోషకాలు.. విటమిన్-డి వైద్యుల సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్లను క్రమం తప్పకుండా తీసుకోవాలి. రోజూ కొంత సమయం సూర్యరశ్మికి కేటాయించాలి. చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్‌లు వంటి ఒమేగా-3 ఎక్కువగా ఉండే ఆహారం వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. చలికాలంలో దాహం తక్కువగా అనిపించినా, డీహైడ్రేషన్ పెరగకుండా ఉండేందుకు గోరువెచ్చని నీరు ఎక్కువగా తాగాలి. ఆకుకూరలు, బెర్రీలు, పసుపు, అల్లం వంటి వాపును తగ్గించే ఆహారాలు తీసుకోవడం ఉత్తమం. వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ.. తేలికపాటి యోగా, స్ట్రెచింగ్ లేదా ఇంట్లోనే చేయగలిగే వ్యాయామాలు చేయండి. ఇది కీళ్ల కదలికను మెరుగుపరుస్తుంది. ధ్యానం శ్వాస వ్యాయామాలు ) లేదా మీకు ఇష్టమైన పనుల ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఒత్తిడి పెరగడం లక్షణాలను మరింత తీవ్రం చేస్తుంది. రోగనిరోధక వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ 7-8 గంటల నాణ్యమైన నిద్ర చాలా అవసరం. మీ లక్షణాలు ఆకస్మాత్తుగా తీవ్రమైతే, పెరిగిన నొప్పి, వాపు, జ్వరం వంటి సంకేతాలు కనిపిస్తే వెంటనే మీ రుమటాలజిస్ట్ లేదా సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించాలి. ఇది కూడా చదవండి..జీవ గడియారాన్ని వెనక్కి తిప్పే శాస్త్రీయ మార్గాలు..?ఇది కూడా చదవండి..రాత్రి 9 గంటల తర్వాత డిన్నర్ చేయడం వల్ల కలిగే నష్టాలు ఇవే....? ఇది కూడా చదవండి..రోజూ బెల్లం తింటే బరువు పెరుగుతారా..? గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

# ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి.

**ఎవడబ్బ సొమ్మని రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారు...**

**సీఎం, మంత్రులు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఫుట్ బాల్ మ్యాచ్ అనడం సిగ్గుచేటు...**

**రూ.వంద కోట్లకు పైగా జనం సొమ్మును ఖర్చు చేస్తున్నపుడు క్యాబినెట్ అనుమతి అవసరం లేదా...**

**లినిప్పులు చెరిగిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి...**



హైదరాబాద్. **(ఆకాంక్ష )డిసెంబర్ 11:** ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఎవడబ్బ సొమ్మని రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్ బాల్ సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు %ొ% ఇది ముమ్మాటికీ ఆర్థిక నేరమే నన్నారు. ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారని హెచ్చరించారు. సీఎం ఫుట్ బాల్ సరదా కోసం రూ.100 కోట్లకుపైగా ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడానికి ప్రభుత్వం రూ.ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో, ఏ యో శాఖల నుంచి ఖర్చు చేస్తోందో, ఎందుకు ఖర్చు చేస్తోందో సీఎం వివరణ ఇవ్వాలి. సీఎం రేవంత్ టీమ్ ను సింగరేణి స్పాన్సర్ చేస్తోందని మీడియాలో చూసాను. ఈ ఫుట్ బాల్ ఆట కోసం సింగరేణి డబ్బులను ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎందుకు ఖర్చు చేస్తున్నారు. ఇవే డబ్బులను సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేదంటే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు కదా ప్రభుత్వ శాఖలేవైనా దుబారా ఖర్చులు చేస్తే ను కట్టడి చేయాల్సిన సీఎం, స్వయంగా తన సరదా కోసం దుబారా చేయడం ఆర్థిక నేరమే మెస్సీ టీమ్ తో రేవంత్ టీమ్ ఫుట్ బాల్ ఆడడం వల్ల రాష్ట్రానికి వచ్చే ప్రయోజనమేంటో సీఎం చెప్పాలి. అంతర్జాతీయ ఫుట్ బాల్ దిగ్గజం లియోనిల్ మెస్సీ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడితే, అప్పీయరెన్స్ ఫీజు కింద రూ.70 కోట్లు తీసుకుంటారని మీడియా చూసా మరి మెస్సీకి ఇచ్చే అప్పీయరెన్స్ ఫీజు ఏ ప్రభుత్వ శాఖ ఇస్తోంది. దాని వల్ల కలిగే ప్రయోజనమేంటి మెస్సీకి ఇచ్చే మొత్తంతోపాటు ఆయన వ్యక్తిగత భద్రత సిబ్బందికి వసతి, విమాన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తున్నది. అంతా కలిపి రూ.వంద కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. సింగరేణి, పర్యాటక, క్రీడల శాఖల నుంచి నిధులను మెస్సీ టూర్ కు మళ్లించినట్టు సమాచారం. ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో ఈ మూడు శాఖలకు కలిగే ప్రయోజనమేంటి దేశంలోనే అత్యుత్తమ పది క్రికెట్ గ్రౌండ్లలో ఒకటైన ఉప్పల్ స్టేడియానికి ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్ క్రికెట్ గ్రౌండును ఫుట్ బాల్ గ్రౌండుగా మార్చాలి. మ్యాచ్ ముగిసాక మళ్లీ దాన్ని క్రికెట్ గ్రౌండుగా మార్చాలి. దీని కోసం రూ.10 కోట్ల వరకు ఖర్చు కావచ్చుట. మరి ఇదంతా దుబారా కాదా, దీని వల్ల ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ నాణ్యత దెబ్బతినదా అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సింగరేణి శాఖను సీఎం రేవంత్ టీమ్ కు స్పాన్సరుగా ఉండడానికి ఎందుకు అంగీకరించారో చెప్పాలి. సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూర్తిగా సరెండర్ అయ్యారు. భట్టి ఆర్థిక శాఖ బిల్లుల క్లియరెన్సుకు 30 శాతం కమిషన్లు తీసుకుంటున్నా సీఎం పట్టించుకోవడం లేదు. అందుకే ఇపుడు సీఎం రేవంత్ ఫుట్ బాల్ సరదా కోసం డిప్యూటీ సీఎం తన సింగరేణి శాఖ ద్వారా పూర్తిగా సహకరిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి కాలేజీ రోజుల్లో ఫుట్ బాల్ ఆడేవారట. అప్పటి సరదా తీర్చుకోవడం కోసం ఇపుడు మెస్సీతో రాష్ట్ర ప్రభుత్వ సొమ్ముతో ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడుతున్నారు. ఒక గంటన్నర మ్యాచ్ కోసం సీఎం ముందుగా ప్రాక్టీస్ చేసుకోవడానికి మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ఏకంగా ఫుట్ బాల్ గ్రౌండును ఏర్పాటు చేశారు. ఇందుకోసం రూ.ఐదు కోట్లు ఖర్చు చేశారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి.లి రూ.వంద కోట్ల ప్రజాధనంతో నీ ఫుట్ బాల్ సరదా తీర్చుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ... ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారు. గుర్తుంచుకో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగానే ఈ ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ అని సిగ్గులేకుండా చెప్తున్న మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఈ ఫుట్ బాల్ మ్యాచ్ తో తెలంగాణ ఎలా రైజింగ్ అవుతుందో చెప్పాలి. గ్లోబల్ సమ్మిట్ జరిగింది డిసెంబరు 8,9 తేదీల్లో. ఆ సమ్మిట్ ముగిసిన నాలుగు రోజులకు ఈ ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహిస్తూ, ఈ మ్యాచ్ సమ్మిట్ లో భాగమని చెప్పేందుకు మంత్రులకు సిగ్గుండాలి. అసలు గ్లోబల్ సమ్మిట్ ప్లానింగులో ఈ ఫుట్ బాల్ మ్యాచ్ లేనే లేదు. అసలు రేవంత్ సర్కార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న విషయం ఈ ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సీకి తెలుసా కేరళ ప్రభుత్వం ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించడం తమ వల్ల కాదని నిరాకరిస్తే, మెస్సీ ఇండియా టూర్ ను ప్లాన్ చేసిన ఈవెంట్ ఆర్గనైజేషన్ సీఎం రేవంత్ రెడ్డిని ముంబైలో కలిసి తెలంగాణలో నిర్వహించాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి సుశీల్ కుమార్ షిండే మనవరాలి పెళ్లి కోసం సీఎం రేవంత్ రెడ్డి అక్టోబరు 31న ముంబై వెళ్లినపుడు అక్కడ ఫుట్ బాల్ మ్యాచ్ ఈవెంట్ ఆర్గనైజర్లు కలిశారు. అంటే హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ పెట్టాలనేది నెల రోజుల క్రితం డిసైడ్ అయింది. కానీ గ్లోబల్ సమ్మిట్ మూడు నెలల క్రితం డిసైండ్ అయింది. మరి వాస్తవాలు ఇలా ఉంటే సీఎం, మంతులు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఫుట్ బాల్ మ్యాచ్ అనడం సిగ్గుచేటు. సీఎం రేవంత్ తన సరదా కోసం ఫుట్ బాల్ ఆడుకునేట్టయితే, అందుకు స్పాన్సర్లను చూసుకోవాలి. కానీ సర్కార్ సొమ్ముతో ఫుట్ బాల్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమే. బీఆర్ఎస్ సర్కార్ ఈ కార్ రేసింగ్ ఈవెంట్ ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందంటున్న రేవంత్ సర్కార్ ... మరి ఇపుడు ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం కాదా. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి శిక్షార్హుడు కాదా ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహణ కోసం ప్రజాధనం ఖర్చు చేయడంపై క్యాబినెటు భేటీలో చర్చ జరిగిందా. మరి రూ.వంద కోట్లకు పైగా జనం సొమ్మును ఖర్చు చేస్తున్నపుడు క్యాబినెట్ అనుమతి అవసరం లేదా మేం లేవనెత్తిన ఈ ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పిన తర్వాతనే ఫుట్ బాల్ మ్యాచ్ ఆడాలి. లేదంటే ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కు వ్యతిరేకంగా బిజెపి నిరసన కార్యక్రమాలు చేపడుతుంది. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా రేపు హైదరాబాద్ రెడ్ హిల్స్ లోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు

# తరచూ నోటి పుండ్లతో బాధపడుతున్నారా? - ఈ టిప్స్ పాటిస్తే సహజంగానే అదుపులో!

**నోటి అల్సర్లకు విరుగుడు ఇవి - ఏఏ జాగ్రత్తలు పాటించాలో వివరిస్తున్న నిపుణులు!**



విటమిన్ లోపం, ఒత్తిడి, నిద్రలేమి, నెలసరి సమయంలో హార్మోన్లలో వచ్చే మార్పులు, వివిధ రకాల వైరల్-బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు ఇవన్నీ చాలా మందిలో నోటి అల్సర్లకు కారణమవుతుంటాయి. కొందరిలో ఒంట్లో వేడి చేయడం వల్ల కూడా ఈ సమస్య తలెత్తుతుంది. ఇలా కారణమేదైనా నోటి అల్సర్ల వల్ల విపరీతమైన నొప్పితో పాటు కనీసం నీరు కూడా తాగడానికి కూడా ఇబ్బంది పడుతుంటాం. అయితే ఈ సమస్యకు మన వంటింట్లోనే పరిష్కారం ఉందని నిపుణులు చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! తులసి ఆకులు : తులసి మొక్కతో ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలున్నాయి. వివిధ రకాల అలర్జీలను తగ్గించడంలో ఈ ఆకులు ప్రభావవంతంగా



పనిచేస్తాయి. ఇందులో నోటి అల్సర్లను తగ్గించే లక్షణం కూడా ఉందంటున్నారు నిపుణులు. రోజుకు నాలుగైదు సార్లు కొన్ని తులసి ఆకులను నమలడం వల్ల సులభంగా ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు. ఈ ఆకులను నమిలేటప్పుడు వాటికి కొన్ని నీళ్లు కూడా జతచేస్తే, ఆ ద్రావణం నోరంతా వ్యాపించి, సమస్యను త్వరగా తగ్గిపోతుందని సూచిస్తున్నారు. ఇందులో యాంటీ ఇన్?ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ-ఆక్సిడెంట్, ఇమ్యునో-మాడ్యులేటరీ లక్షణాల కారణంగా, తులసి వివిధ నోటి రుగ్మతల చికిత్సలో ఆశాజనకమైన మూలికగా ఉంటుందని %×త్వవతీఅఫ్‌అశీఖుశ్రీ ప్రచురించింది. ఆహారపదార్థాలకు అదనపు రుచిని తేవడం, చర్మంపై గాయాలను మాన్పడమే కాకుండా నోటి అల్సర్లను తగ్గించడంలోనూ తేనె సమర్థంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అల్సర్ల సమస్య ఎక్కువగా ఉన్నచోట తేనెను రాస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు. ఇందులోని యాంటీమైక్రోబియల్ గుణాల కారణంగా అల్సర్లను కలిగించే బ్యాక్టీరియా త్వరగా నశిస్తుందని పేర్కొంటున్నారు. తేనెలోని సహజగుణాలు నోటి లోపల తేమ ఉండేలా చేసి, అల్సర్ల వల్ల పొడిబారిన చర్మానికి ఉపశమనాన్ని కలిగిస్తాయని తెలియజేస్తున్నారు. తేనెను ఉపయోగించి, అల్సర్ల నుంచి మరింత త్వరిత ఉపశమనం పొందాలంటే, దానికి చిటికెడు పసుపు కలిపితే సరిపోతుందని సలహా ఇస్తున్నారు. ఆఫ్తస్? నోటి పూతలతో బాధపడుతున్న పిల్లల సమూహంలో తేనె ప్రభావవంతమైన, సురక్షితమైన చికిత్సా ఏజెంట్‌గా కనుగొనబడిందని ప్రచురించింది.శరీరంలో కనిపించే ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తున్నారా? - ముప్పు తప్పదంటున్న నిపుణులు! ప్రకృతిసిద్ధంగా ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో కొబ్బరిది కీలకస్థానం. నోటి అల్సర్లతో బాధపడేవారు సమస్య ఉన్న చోట కాస్త కొబ్బరి నూనెను రాస్తే ఉపశమనాన్ని పొందచ్చంటున్నారు నిపుణులు. అలాగే ఎండుకొబ్బరి ముక్కలను నమిలినా, అల్సర్ల నుంచి త్వరగా ఉపశమనం పొందచ్చని చెబుతున్నారు. ఇక లేత కొబ్బరిబోండం నీళ్లు ఎక్కువసార్లు తీసుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గి, అల్సర్ల సమస్య క్రమంగా తగ్గుముఖం పడుతుందని పేర్కొంటున్నారు. గసగసాలు : శరీరంలోని వేడిని తగ్గించడంలో గసగసాలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. నోట్లో అల్సర్లు ఇబ్బంది పెట్టడానికి అధిక వేడే కారణమంటున్నారు నిపుణులు. అందుకే ఈ సమస్యను తగ్గించుకోవడానికి గసగసాలు చక్కటి ప్రత్యామ్నాయం అని సూచిస్తున్నారు. ఒక టేబుల్ స్పూన్ పొడిచేసిన గసగసాలకు, అంతే పరిమాణంలో పంచదారను జతచేసి, సమస్య తగ్గే వరకు రోజూ రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు.నోటి అల్సర్ల నుంచి తక్షణ ఉపశమనానికి సమస్య ఉన్న చోట ఐస్ ముక్కలతో మర్దన చేస్తే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అల్సర్?తో ఇబ్బంది పడుతున్నవారు? తరచూ లవంగాలు నమిలితే, ఆ ఘాటుకు సమస్య సులభంగా పరిష్కారమవుతుందంటున్నారు. దీనికి బదులు లవంగం నూనెను కూడా సమస్య ఉన్న చోట అప్లై చేయచ్చని సూచిస్తున్నారు.

అలాగే, గోరువెచ్చని నీటితో నోటిని వీలైనన్ని ఎక్కువసార్లు పుక్కిలించాలని సలహా ఇస్తున్నారు. ఇలా చేస్తే అల్సర్ల కారణంగా ఎదురయ్యే మంట, నొప్పి నుంచి తక్షణ ఉపశమనం పొందచ్చని పేర్కొంటున్నారు.మజ్జిగను ఎక్కువగా తీసుకుంటే నోటి అల్సర్ల సమస్యను సులభంగా తగ్గించుకోవచ్చని అంటున్నారు. లేకపోతే సమస్య ఉన్నచోట నెయ్యిని రాసినా మంచి ఫలితాన్ని పొందవచ్చని తెలియజేస్తున్నారు.ఏదైనా ఆహారం తీసుకున్న తర్వాత నోటిని శుభ్రం చేసుకోవాలని, లేదంటే నోట్లో మిగిలిపోయిన ఆహారపదార్థాల నుంచి వెలువడే ఆమ్లాలు నోటి అల్సర్ల సమస్యకు కారణమవుతాయని చెబుతున్నారు.రోజుకు కనీసం రెండుసార్లు పళ్లు తోముకోవడం, రోజుకు ఒకసారి ఫ్లాస్ చేసుకోవాలని %ఎవసశ్రీఱఅవజూశ్రీబం% అధ్యయనం పేర్కొంది. అలాగే, ప్రతి మూడు నెలలకోసారి టూత్‌బ్రష్‌ను మార్చడం వల్ల నోటి అల్సర్ల సమస్య రాకుండా జాగ్రత్తపడచ్చని నిపుణులు సూచిస్తున్నారు

సాధారణంగా శరీరంలో 'విటమిన్ బి12' శాతం తగ్గిపోతే నోటి అల్సర్లు వస్తాయని, కాబట్టి డాక్టర్ల సలహా మేరకు విటమిన్ బి12 సప్లిమెంట్స్ వేసుకోవడం, ఈ విటమిన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు. 'విటమిన్ సి' పుష్కలంగా లభించే వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇలాంటి అల్సర్లకు చెక్ పెట్టచ్చని అంటున్నారు. నోటి అల్సర్ల సమస్యతో బాధపడుతున్నప్పుడు టీ, కాఫీలకు ఎంత దూరంగా ఉంటే అంత మేలని సలహా ఇస్తున్నారు. శరీరంలో ఎసిడిటీని ఎక్కువ చేసే మాంసాహారానికి కొద్దిరోజులు దూరంగా ఉంటే ఈ సమస్య త్వరగా నయమవుతుందని తెలియజేస్తున్నారు. పచ్చి ఉల్లిపాయలను ఎక్కువగా



తీసుకోవడం వల్ల నోటి అల్సర్ల సమస్య త్వరగా తగ్గుముఖం పడుతుందని చెబుతున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఊపిరితిత్తుల క్యాన్సర్ కు కారణాలు.. లక్షణాలు, నివారణ పద్ధతులు..

ఊపిరితిత్తుల క్యాన్సర్ ఒక తీవ్రమైన సమస్య, వాయు కాలుష్యం ఒక ప్రధాన ప్రమాద కారకం. చిన్న దుమ్ము కణాలు, హానికరమైన రసాయనాలు ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు కారణమవుతాయి. ఢిల్లీ-ఎన్ సి ఆర్ వంటి కలుషిత ప్రాంతాలలో నివసించే ధూమపానం చేయని వారు సైతం ఊపిరితిత్తుల వ్యాధుల బారీన పడుతున్నారు. ఇది కూడా చదవండి.. వరల్డ్ డైజెస్టివ్ హెల్త్ డే ఎలా మొదలైంది..?ఇది కూడా చదవండి.. వాక్సిన్ గురించి వాస్తవాలు- అవాస్తవాలు.. ఇది కూడా చదవండి.. ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ అంటే ఏమిటి..? ఊపిరితిత్తులను రక్షించుకోవడానికి ఏమి చేయాలి..? వాయు కాలుష్యం ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలను పీడిస్తున్న తీవ్రమైన వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది దీని బారిన పడుతున్నారు. చాలామంది తమ ప్రాణాలను కూడా కోల్పోయారు. సంవత్సరాలుగా, ధూమపానం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రధాన కారణమని ప్రజలు భావించారు, కానీ ఇప్పుడు ఇతర కారణాలు ఉన్నాయి.ఈ వ్యాధికి మరో ప్రమాదకరమైన కారణం మనం పీల్చే గాలి అని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. భారతదేశంలో, ముఖ్యంగా మెట్రో నగలు,పారిశ్రామిక ప్రాంతాలలో, వాయు కాలుష్యం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రధాన ప్రమాద కారకంగా మారింది, ధూమపానం చేయని వారికి కూడా పొల్యూషన్ మరింత ప్రమాదకరమైనది.. ఎందుకంటే ఇది కనిపించదు. మనం దానిని చూడలేము, కానీ ప్రతి శ్వాసతో అది మన ఊపిరితిత్తులలోకి ప్రవేశిస్తుంది.వాయు కాలుష్యం ఎందుకు ప్రమాదకరం..?వాయు కాలుష్యం అనేది చాలా చిన్న ధూళి కణాలు నైట్రోజన్ ఆక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్ , సేంద్రీయ సమ్మేళనాలు అని పిలువబడే రసాయనాలు వంటి హానికరమైన పదార్థాల మిశ్రమం అని వివరిస్తున్నారు. ఈ కణాలు చాలా చిన్నవిగా ఉంటాయి, అవి మన శరీరంలోని సహజ




రక్షణలను సైతం చొచ్చుకుపోయి ఊపిరితిత్తులలోకి వెళతాయి. విషపూరిత గాలి క్యాన్సర్‌కు ఎలా కారణమవుతుంది..?విషపూరిత గాలి రక్తప్రవాహంలోకి కూడా ప్రవేశించగలదు. ఒకసారి పీల్చిన తర్వాత, అది వాపు, నష్టాన్ని కలిగిస్తుంది. మన కణాలలోని డిఎన్ఏ కు అంతరాయం కలిగిస్తుంది. కాలక్రమేణా ఇది క్యాన్సర్‌కు దారితీస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థబహిరంగ వాయు కాలుష్యం, సూక్ష్మ కణ పదార్థాన్ని గ్రూప్ 1 క్యాన్సర్ కారకాలుగా ప్రకటించింది, అంటే అవి పొగాకు ,ఆస్బెస్టాస్ లాగా ప్రమాదకరమైనవి.ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంది..?భారతదేశం, ఇతర ప్రాంతాలలోనూ ముఖ్యంగా ఢిల్లీ-ఎన్ సి ఆర్ వంటి కాలుష్య ప్రాంతాలలో, ధూమపానం చేయకుండా ఎక్కువ మంది ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్నట్లు ఇటీవలి అధ్యయనాలు వెల్లడించాయి. కలుషితమైన గాలిని ఎక్కువసేపు పీల్చడం వల్ల రోజూ సిగరెట్లు కాల్చినంత హానికరం అని వైద్యులు మరింత వివరిస్తున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు ఎందుకంటే వారి ఊపిరితిత్తులు చిన్నవిగా ఉంటాయి. వారు ఎక్కువసేపు కలుషితమైన గాలిని పీల్చుకుంటారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు.. నిరంతర దగ్గు, స్వల్ప శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీలో అసౌకర్యం,అసాధారణ అలసట వంటివి కనిపిస్తే చాలామంది తరచుగా ఈ ప్రారంభ లక్షణాలను విస్మరిస్తారు. ఒక్కోసారి కాలుష్యం వల్ల కలిగే అలెర్జీలుగా భావిస్తారు. అయితే, ఈ లక్షణాలు ఎక్కువ కాలం కొనసాగితే, వాటిని విస్మరించకూడదు. ఊపిరితిత్తులను ఎలా రక్షించుకోవాలి..? గాలి నాణ్యత సూచిక ని ప్రదర్శించే యాప్‌లను ఉపయోగించి గాలి నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయటికి వెళ్లకూడదు. హానికరమైన కణాలను నిరోధించడానికి 95 మాస్క్ ధరించాలి. ఎయిర్ ప్యూరిఫైయర్‌ని ఉపయోగించడం, ధూమపానం లేదా ధూపం వేయడం, కాలుష్య స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు కిటికీలు తెరవడం ద్వారా ఇంట్లో గాలిని శుభ్రంగా ఉంచవచ్చు. ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేసే సిట్రస్ పండ్లు, ఆకు కూరలు, పసుపు, డ్రై ఫ్రూట్స్ వంటి ఆహారాలు తినాలి, ఇవి యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండడమే కాకుండా ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే, ధూమపానం చేయకపోయినా, క్రమం తప్పకుండా ఊపిరితిత్తుల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ఇది కూడా చదవండి..మెంటల్ స్ట్రెస్ తగ్గించే ఆరోగ్యకరమైన నియమాలు ఇది కూడా చదవండి.. టాటూ వేయించుకున్న వాళ్లు రక్తదానంచేయకూడదా..? ఇది కూడా చదవండి..టాటూస్ తో 29శాతం స్కిన్ క్యాన్సర్ ముప్పు..ఇది కూడా చదవండి.. వరల్డ్ డైజెస్టివ్ హెల్త్ డే ఎలా మొదలైంది..? ఇది కూడా చదవండి.. వాక్సిన్ గురించి వాస్తవాలు- అవాస్తవాలు.. గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.



# నా ఇష్టాన్ని ఎవరూ అర్థం చేసుకోలేదు.. పెళ్లి రద్దు తర్వాత తొలిసారి స్పందించిన స్మృతీ

స్మృతీ మందాన.. ప్రముఖ క్రికెటర్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె.. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వ్యక్తిగత కారణాలవల్ల వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ప్రముఖ సంగీత స్వరకర్త పలాశ్ ముచ్చల్ తో ప్రేమలో పడి ,ఈ ఏడాది నవంబర్ లో నిశ్చితార్థం చేసుకున్నారు. పెళ్లికి కూడా అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. అయితే సడన్ గా స్మృతీ మందాన తండ్రి హాస్పిటల్ పాలవడం.. ఆ మరుసటి రోజు పలాశ్ ముచ్చల్ కూడా హాస్పిటల్లో అనారోగ్యంతో చేరారు. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారు అనుకున్న ఈ జంట సడన్గా పెళ్లిని రద్దు చేసుకుంటూ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ఇకపోతే వీరిద్దరూ పెళ్లి రద్దు చేసుకోవడానికి అసలు కారణాన్ని తెలియజేయలేదు. కానీ తమ నిర్ణయాన్ని గౌరవించాలని, తమ గోప్యతకు భంగం కలిగించకూడదు అంటూ సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించిన విషయం తెలిసింది. ఇకపోతే ఇప్పుడు పెళ్లి రద్దు తర్వాత తొలిసారి ఒక కార్యక్రమంలో పాల్గొన్న స్మృతీ మందాన చేసిన కామెంట్లు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ముఖ్యంగా తనను ఎవరు అర్థం చేసుకోలేదని, ఇక దానికంటే మించింది మరొకటి లేదు అంటూ చెప్పుకొచ్చింది. అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే! ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సమ్మిట్ లో పాల్గొన్న స్మృతీ మందాన మాట్లాడుతూ.. "క్రికెట్ కంటే నాకు మరేది కూడా ఇష్టం లేదు. ఇండియన్ జెర్సీ ధరించామంటే సమస్యలన్నింటినీ పక్కన పెట్టేసి.. ఎలాగైనా సరే విజయం సాధించాలనే కోరిక మనలో బలంగా పాతుకుపోతుంది. ముఖ్యంగా ఆ ఆలోచన మాత్రమే జీవితంపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది. నిజానికి నాకు చిన్నప్పుడే బ్యాటింగ్ పట్ల ఎంతో పిచ్చి ఉండేది. కానీ దానిని ఎవరూ అర్థం చేసుకోలేదు. అయితే నా మనసులో నేను ఎప్పటికైనా ప్రపంచ ఛాంపియన్ అని పిలవబడాలని కోరుకున్నాను. కి ఊపిరి పోసే ప్రాజెక్ట్ ఏది..? నిజానికి నేను ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తిని. దేని గురించి ఎక్కువగా ఆలోచించి నా జీవితాన్ని కష్టాల మయం చేసుకోను. నేను నమ్మేది ఒక్కటే తెరవెనుక ఎంత పనిచేసిన మైదానంలో ఏం చేస్తున్నారు అనేదే అందరూ చూసి తీర్పు ఇస్తారు. కానీ నేను.. నన్ను లేదా జట్టు గురించి తీర్పు చెప్పేది మనం తెర వెనుక చేసే పని మాత్రమే". అంటూ స్మృతి మందాన చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈమె చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. బాలయ్య 'అఖండ-2'.. బోయపాటికి ఇప్పుడు అవసరం! స్మృతీ మందాన విషయానికి వస్తే.. స్మృతి శ్రీనివాస్ మందాన ఈమె భారత మహిళా జాతీయ జట్టు తరపున ఆడే భారత క్రికెటర్ గా పేరు సొంతం చేసుకుంది. తన అద్భుతమైన ప్రదర్శనతో ఎన్నో విజయాలను అందుకుంది. 2018 జూన్ లో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఈమెను ఉత్తమ మహిళ అంతర్జాతీయ క్రికెటర్ గా పేర్కొంది. ఐసిసి వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ గా 2018లో ఎంపికయింది అలాగే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈమెకు ఉత్తమ మహిళా క్రికెటర్ గా అవార్డును ప్రధానం చేశారు.

# అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే!



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న 'అఖండ 2: తాండవం' పై అంచనాలు ఎలా ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. డివోషనల్ టచ్ తో కూడిన మాస్ సినిమా కావడంతో ఫ్యామిలీస్, మాస్ ఆడియెన్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమా ఓవర్సీస్ బిజినెస్ వ్యవహారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. అఖండ ముందు వరకు బాలకృష్ణ సినిమాలకు ఓవర్సీస్ లో ఒక లిమిటెడ్ మార్కెట్ ఉండేది. కానీ అఖండ సినిమా ఆ లెక్కలను మార్చేసింది. దీంతో సీక్వెల్ కు అక్కడ భారీ డిమాండ్ ఏర్పడింది. తాజా సమాచారం ప్రకారం ఓవర్సీస్ రైట్స్ మొత్తం ఒకే బయ్యర్ తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే మొదట అనుకున్న డీల్ కు, ఇప్పటి పరిస్థితికి కొంత తేడా వచ్చింది. సినిమా విడుదల వాయిదా పడటం, అనుకున్న సమయానికి రాకపోవడంతో ఫైనాన్షియల్ గా డీల్స్ లో కొన్ని మార్పులు జరిగాయట. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? దీంతో ఇప్పుడు నార్త్ అమెరికాలో 'అఖండ 2' బ్రేక్ ఈవెన్ టార్గెట్ రివైజ్ అయినట్లు సమాచారం. లేటెస్ట్ ట్రేడ్ లెక్కల ప్రకారం ఈ సినిమా అక్కడ సేఫ్ జోన్ లోకి రావాలంటే ఏకంగా 1.5 మిలియన్ డాలర్లు రాబట్టాల్సి ఉందట. ఇది చిన్న టార్గెట్ ఏమీ కాదు. బాలయ్య కెరీర్ లోనే ఇది ఓవర్సీస్ లో అత్యంత పెద్ద టార్గెట్ అని చెప్పవచ్చు. గతంలో బాలయ్య సినిమాలు అక్కడ మంచి విజయాలు సాధించినా, ఈ మార్క్ ను టచ్ చేయడం అనేది ఒక సవాలే. ఎందుకంటే బాలకృష్ణ కెరీర్ లో అక్కడ హైయెస్ట్ గ్రాసర్స్ గా నిలిచిన సినిమాలు కూడా ఈ నెంబర్ కు కొంచెం దూరంలోనే ఆగిపోయాయి. ఉదాహరణకు సూపర్ హిట్ అయిన 'భగవంత్ కేసరి' అక్కడ సుమారు 1.26 మిలియన్ డాలర్లు రాబట్టింది. అలాగే 'వీరసింహారెడ్డి' కూడా దాదాపు అదే రేంజ్ లో కలెక్షన్స్ సాధించింది. అంటే ఇప్పుడు 'అఖండ 2' హిట్ అనిపించుకోవాలంటే బాలయ్య తన పాత రికార్డులను బద్దలు కొట్టడమే కాకుండా, కెరీర్ బెస్ట్ ఫిగర్స్ ను నమోదు చేయాల్సి ఉంటుంది. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! నిజానికి 1.5 మిలియన్ డాలర్లు అనేది మిగతా స్టార్ హీరోలకు సాధారణ విషయం కావచ్చు కానీ, బాలయ్య మార్కెట్ కు ఇది గట్టి టార్గెట్. సినిమా టాక్ ఏమాత్రం తేడా కొట్టినా బయ్యర్లకు నష్టాలు తప్పవు. కేవలం ఆరంభంలో వచ్చే ఓపెనింగ్స్ మీదే కాకుండా, లాంగ్ రన్ ఉంటేనే ఈ బ్రేక్ ఈవెన్ మార్క్ ను దాటగలరు. అయితే అఖండ సిరీస్ కు ఉన్న బ్రాండ్ ఇమేజ్, శివ తత్వం సెంటిమెంట్ వర్కవుట్ అయితే ఈ టార్గెట్ ను రీచ్ అవ్వడం అసాధ్యమేమీ కాదు. కాకపోతే కంటెంట్ ఎక్స్ట్రార్డినరీగా ఉండాలి. మామూలు హిట్ టాక్ వస్తే సరిపోదు, బ్లాక్ బస్టర్ టాక్ వస్తేనే నార్త్ అమెరికాలో బాలయ్య ఈ 1.5 మిలియన్ డాలర్ల మార్క్ ని దాటగలరు. మరి బాలయ్య ఈ టార్గెట్ ను ఎలా ఛేదిస్తారో చూడాలి.

# బాలయ్య 'అఖండ-2'.. బోయపాటికి ఇప్పుడు అవసరం!



**ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానున్న అఖండ 2పై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి.**

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో బోయపాటి శ్రీను తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ అఖండ 2: తాండవం. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన అఖండకు సీక్వెల్ గా రూపొందిన ఆ సినిమా డిసెంబర్ 12వ తేదీన రిలీజ్ కానుంది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్స్ తో సందడి మొదలు కానుంది. ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానున్న అఖండ 2పై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ఒక్కో అప్డేట్ తో మేకర్స్ వాటిని పెంచుకుంటూ పోతున్నారు. కొత్త కొత్త అప్డేట్స్ తో సందడి చేస్తూ మంచి బజ్ క్రియేట్ చేస్తున్నారు. ఏదేమైనా సినిమా ఇప్పుడు బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? మేకర్స్ కూడా అదే నమ్మకంతో ఉన్నారు. ముఖ్యంగా డైరెక్టర్ బోయపాటి శ్రీను అని చెప్పాలి. ఎందుకంటే ఆయనకు ఇప్పుడు భారీ హిట్ అవసరం. చాలా కీలకం కూడా. బాలయ్యతో అఖండ చేసి పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్న బోయపాటి.. ఆ తర్వాత నుంచి ఇప్పటి ఒక్క మూవీ మాత్రమే రూపొందించారు. అదే రామ్ పోతినేని స్కంద. భారీ అంచనాల మధ్య రెండేళ్ల క్రితం రిలీజ్ అయిన స్కంద మూవీ డిజాస్టర్ గా మిగిలింది. ఆ సమయంలో బోయపాటి శ్రీను విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. స్కంద తర్వాత అఖండ 2 తాండవంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆ సినిమాతో కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. ఇవ్వాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! అయితే బోయపాటి, బాలయ్య కాంబినేషన్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పటికే వారి కాంబినేషన్ లో వచ్చిన సినిమాలు అన్నీ సూపర్ హిట్లే. ఒక్కటి కూడా నిరాశపరిచిందని చెప్పలేం. సింహా, లెజెండ్, అఖండ.. మూడు కూడా ఆడియన్స్ ను ఆకట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ గా కూడా వర్కౌట్ అయ్యాయి. కాబట్టి ఇప్పుడు అఖండ 2 క్లిక్ అవుతుందని కూడా అంచనాలు ఉన్నాయి. ఆ సినిమా కోసం బోయపాటి కొన్ని నెలల పాటు స్క్రిప్ట్ వర్క్ చేశారు. దర్శకత్వం వహించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. బాలయ్య ఇమేజ్ కు తగ్గట్టు మూవీని తీర్చిదిద్దారని తెలుస్తోంది. అదే సమయంలో అఖండ విజయం.. బోయపాటికి నెక్స్ట్ మూవీ విషయంలో హెల్ప్ అవుతుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో ఆయన తన తదుపరి సినిమా చేయనున్నారని సమాచారం. మరి అఖండ 2 తాండవం ఎలాంటి రిజల్ట్ సాధిస్తుందో వేచి చూడాలి.



# ప్రభాస్ ను నమ్మి.. రూ.4500 కోట్లా?

ప్రభాస్ సినిమాల లైనప్ చూస్తే ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బాహుబలి తర్వాత ఆయన మార్కెట్ రేంజ్ పెరిగిన మాట వాస్తవమే అయినా, ప్రతీ సినిమాకు వందల కోట్ల బిజినెస్ జరగడం అనేది చిన్న విషయం కాదు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఉన్న ఐదు సినిమాలు బడ్జెట్ పరంగానే కాదు, బిజినెస్ పరంగా కూడా భారీగానే ఉన్నాయి. అయితే ఈ సినిమాలపై మార్కెట్ లో వినిపిస్తున్న లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం కలగకమానదు. ముందుగా మారుతి దర్శకత్వంలో వస్తున్న 'ది రాజా సాబ్' పై బయట బజ్ కాస్త తక్కువగానే ఉన్నా, హారర్ కామెడీ జానర్ కాబట్టి సేఫ్ జోన్ లోనే ఉంది. దీనికి దాదాపు రూ. 400 కోట్ల వరకు బిజినెస్ జరిగే ఛాన్స్ ఉందట. ఇక హను రాఘవపూడి 'ఫౌజీ' సినిమా వార్ డ్రామాగా వస్తోంది. దర్శకుడికి ఉన్న క్లాస్ ఇమేజ్, ప్రభాస్ మాస్ ఇమేజ్ కలిస్తే.. ఈ సినిమా మీద ట్రేడ్ లో రూ. 600 కోట్ల వరకు అంచనాలు ఉన్నాయి. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? ఇక అసలైన మార్కెట్ పెద్ద సినిమాల దగ్గరే ఉంది. ప్రశాంత్ నీల్ 'సలార్ 2' కు పార్ట్ 1 సక్సెస్ బాగా ప్లస్ అవుతుంది. ఆ హైప్ తో ఈజీగా రూ. 800 నుంచి 900 కోట్ల బిజినెస్ ఆశించవచ్చు. అలాగే సందీప్ రెడ్డి వంగాతో చేయబోయే 'స్పిరిట్' సినిమాపై ఉన్న క్రేజ్ వేరు. ఈ కాంబినేషన్ కున్న డిమాండ్ దృష్ట్యా రూ. 1200 కోట్ల వరకు బిజినెస్ జరిగినా ఆశ్చర్యం లేదు. వీటన్నింటిలో పెద్దది 'కల్కి 2'. మొదటి భాగం గ్లోబల్ గా ఆడింది కాబట్టి, రెండో భాగం బిజినెస్ అంతకు మించి ఉండబోతోంది. రైట్స్ పరంగా చూసుకుంటే ఇది రూ. 1350 కోట్ల మార్కును టచ్ చేసే అవకాశం ఉంది. ఇలా చూస్తే ప్రతీ సినిమా తనదైన స్థాయిలో మార్కెట్ ను సెట్ చేసుకుంటూ పోయేలా కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ప్రస్తుతం వినిపిస్తున్న ప్రాథమిక అంచనాలు మాత్రమే. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ఈ ఐదు సినిమాల మొత్తం లెక్కలు ఒకసారి గమనిస్తే అసలు విషయం అర్థమవుతుంది. రాజా సాబ్ నుంచి కల్కి 2 వరకు ప్రభాస్ లైనప్ లో ఉన్న సినిమాలన్నింటినీ కలిపి చూస్తే.. రాబోయే రోజుల్లో ప్రభాస్ మీద జరగనున్న టోటల్ బిజినెస్ లెక్కలు మారుతున్నాయి. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం.. ఈ ఐదు సినిమాల మొత్తం బిజినెస్ దగ్గర దగ్గర రూ. 4000 వేల నుంచి 4500 కోట్ల వరకు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక హీరో మార్కెట్ ఈ రేంజ్ లో ఉండటం విశేషమే. అయితే ఇంత భారీ బిజినెస్ జరగడం ఎంత గొప్పో, అంతే రిస్క్ తో కూడుకున్న పని కూడా. ఏ చిన్న తేడా వచ్చినా బయ్యర్లు నష్టపోయే ప్రమాదం ఉంది. కేవలం కాంబినేషన్ల క్రేజ్ మీదే కాకుండా కంటెంట్ కూడా స్ట్రాంగ్ గా ఉంటేనే ఈ నెంబర్లు సాధ్యమవుతాయి. మరి బాక్సాఫీస్ దగ్గర ప్రభాస్ ఈ టార్గెట్ ను ఎలా రీచ్ అవుతారో, ఈ 4500 కోట్ల మార్కును ఎలా జస్టిఫై చేస్తారో వేచి చూడాలి.



# రిసార్ట్ లో ప్రగ్యా హొయలు.. హాట్ ట్రీట్ కి ఫ్యాన్స్ గుండెల్లో గుబులు!



ప్రగ్యా జైస్వాల్.. సినిమాల కంటే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈ ముద్దుగుమ్మ.. ఎప్పటికప్పుడు తన హాట్ ట్రీట్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది అనడంలో సందేహం లేదు. ఇందులో భాగంగానే తాజాగా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి వెకేషన్ లో భాగంగా ఒక రిసార్ట్ కు వెళ్లిన ఈమె.. అక్కడ తన అందాలతో హాట్ ఫోజులతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోందని చెప్పవచ్చు. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? ముఖ్యంగా సీబ్లూ, ఎల్లో కలర్ కాంబినేషన్ లో షర్టు, షార్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసిన ఈమె.. మరో ఫోటోలో బికినీ అందాలతో ఆశ్చర్యపరిచింది. ఇంకొన్ని ఫోటోలలో షిప్పులో ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు అలాగే రిసార్ట్ లో వారు ఇష్టంగా తీసుకున్న డెసర్ట్ కు సంబంధించిన ఫోటోలను కూడా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసింది. ఇక ప్రస్తుతం వెకేషన్ లో ఈమె చిల్ అవుతూ ఎంజాయ్ చేస్తున్న మూమెంట్స్ కి సంబంధించిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలలో ప్రగ్యా జైస్వాల్ ను చూస్తుంటే ఈమె ఏ రేంజ్ లో వెకేషన్ ని ఆస్వాదిస్తుందో అర్థం అవుతోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే ఇలా వెకేషన్స్ తో తన మైండ్ ను మరింత రీఫ్రెష్ చేసుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ప్రగ్యా జైస్వాల్ విషయానికి వస్తే.. మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించిన ఈమె.. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదివింది. సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పుడు వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయాన్ని అందుకున్న ఈమె.. క్రమంగా మోడల్గా ఎదిగింది. కళా , సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక్ పురస్కారం లభించింది . కాలక్రమేనా మోడల్గా అవతరించిన ప్రగ్యా జైస్వాల్ ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలలో పాల్గొని.. మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డ్యాన్సింగ్ క్వీన్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ వంటి టైటిల్స్ ను సొంతం చేసుకుంది. మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, డాబర్ వాటిక, ఎఫ్బిబి, రిలయన్స్ డిజిటల్ వంటి పాపులర్ బ్రాండ్స్ కు అంబాసిడర్ గా కూడా పనిచేసింది. అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే! ఇక మరొకవైపు సినీ రంగంలోకి కూడా అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. 2015లో ఒకేసారి తెలుగు, హిందీ, తమిళ్ భాషలలో చిత్రాలు చేసి సినీ రంగంలోకి అరంగేట్రం చేసింది. అలా 2015లో మిర్చి లాంటి కుర్రాడు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. క్రిష్ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన కంచే సినిమాలో హీరోయిన్గా నటించి భారీ పాపులారిటీ అందుకుంది. అంతేకాదు ఇందులో ఉత్తమ నటన కనబరిచినందుకు ఈమెకు ఉత్తమ నటి విభాగంలో గద్దర్ అవార్డు కూడా లభించింది. అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com